
# ఐక్య ఉపాధ్యాయ

సంపుటి 4 ★ సంచిక 3 ★ మార్చి 1978




జీవితానికుపయోగించని
ఎంచక్కని అంకెల గారడీలు!
భవిష్యత్తును తీర్చిదిద్దని
పిల్లి మొగ్గల మోసపు పేరడీలు!

నేటి విద్యార్థి రేపటి నిరుద్యోగిగా
బానిస భావాల బందిఖానాలో ఖైదీగా
ప్రయోగాల సాలెగూట్లో పురుగుగా
పరిణమించినంతకాలం లేదు ముక్తి!

జాతి చైతన్యానికి లేదు ఉద్దీప్తి!

రు. 1

ఆంధ్రప్రదే[illegible]పాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

CI

# సంపాదక లేఖలు

## సమానఅర్హతలకు సమాన వేతనాలివ్వాలి

సెంకడరీగ్రేడ్ టీచర్లు, బి. యి. డి. టీచర్లు ఏ స్కూలులో (ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత) ఏ తరగతులకు బోధిస్తున్నా వారందరికీ సమాన వేతనాలు, సమాన సర్వీసు నిబంధనలు వర్తిస్తున్నయ్. కాని నాలుగు సంవత్సరములు (యమ్. ఎ లాగా) విద్వాన్ చదివి, పండితశిక్షణ పొందినప్పటికి తెలుగు పండితులకు మాత్రం గ్రేడ్ I గ్రేడ్ II గా విభజించి రెండువిధాల స్కేళ్ళు ఇస్తున్నారు. సమానార్హత, సమాన వేతనాలు కొందరికి వర్తింపజేస మరి కొందరికి వర్తింపజేయకపోవటం అన్యాయం. కాన ప్రభుత్వంవారు ఈ విషయాన్ని పరిశీలించి బి.యి.డి. వారితో సమానముగ ఒకేరకపు స్కేళ్ళు వర్తింపజేయగోరుచున్నాను.

— ధనిరెడ్డి ఓబులరెడ్డి, విద్వాన్, జమ్ములమడుగు.

## ప్రభుత్వ ద్వంద్వ వైఖరి

'అదనపు ఉన్నత విద్యార్హతలు గలవారికి అదనపు జీతం' అనే విషయంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నది. బి ఎ, బి.యస్‌సి. బి.యిడి. మొదలగు అదనపు విద్యార్హతలుగల వారికి అదనపు ఇంక్రిమెంట్లు ప్రకటించి, యం.యిడి., యం.ఫిల్., పి.హెచ్.డి. మొదలైన అదనపు విద్యార్హతలుగల జూనియర్ అసిస్టెంట్ లెక్చరర్లకు ప్రకటించకపోవడం అన్యాయం.

యు జి.సి.వారు యం. ఫిల్. లేక పి హెచ్.డి. గలవారికి రు 700-1600లు స్కేలివ్వాలని సిఫార్సు చేయగా, ఆ అర్హతలు ఇప్పటికేఉన్న జూనియర్ లెక్చరర్లకు ప్రమోషన్‌గురించిప్రభుత్వం ఆలోచించకపోగా, కనీసం అదనపు ఇంక్రిమెంట్లయినా ప్రకటించలేదు. ఈ విషయం ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ దృష్టికితెచ్చి న్యాయం కల్గించాలని కోరుతున్నాను.

— ఉదమ్, టోఫ్.

## ఇదెక్కడి న్యాయం?

ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్స్ గ్రేడ్ రు. 290-520 కాగా వీరిని రెండు గ్రేడ్‌లుగా విభజించి గ్రేడ్ I కు 290 - 520 గ్రేడ్ II కు 250-430 ఇస్తున్నారు వీరికనీస విద్యార్హత ప్రస్తుతం ఇంటర్ మీడియట్. ట్రయినింగ్‌కు సెలక్ట్‌కావటం బ్రహ్మప్రళయం. ట్రయినింగ్ సంవత్సరం ఉంటుంది.

ఒకే డిప్లొమాకల్గి, ఒకే విద్యార్హతగలవారికి రెండు గ్రేడ్లుగా విభజించటం అదేం న్యాయం? ప్రభుత్వ పాఠశాలలో ఈ కేటగిరీ వారందరికీ రు.290–520 ఇస్తున్నారు. మరి పరిషతు స్కూళ్ళల్లో ఈ విభజనదేనికి? కాన నూతనంగా నియమింపబడిన పే కమిషనర్ అందరికీ ఒకే గ్రేడ్ నిర్ణయింపగోరుచున్నాను.

ఎం.ఎ. దేవిన్‌ప్రావిన్స్. బెల్లంపల్లి.

## దారుణమైన ఉత్తర్వు

ఇంతకుముందు టీచర్లకు ట్రయినింగుకుగాని, ఉద్యోగానికి వయోపరిమితి నిబంధనలేదు. ప్రస్తుత తీవ్ర నిరుద్యోగ పరిస్థితిలో డిగ్రీ పొంది, ట్రయినింగ్ పూర్తిచేసి చాతకపుపక్షిలా ఏడెనిమిదేళ్లు ఎదురుచూస్తేగాని ఉద్యోగం దొరకదు. ఆ[illegible] గోరుచుట్టుపై రోకటిపోటులా జి.ఓ ఎం.ఎస్. నెం. 1098 తేది 23-11-77 ఉత్తర్వు వచ్చింది. దానిలో 30 సంవత్సరముల లోపుగ ఉద్యోగాలు సంపాదించుకోవాలని, ఆ తర్వాత అనర్హులని ప్రకటించారు. అశనిపాతం లాంటి ఈ ఉత్తర్వు వెనక్కు కొట్టకపోతే ఎందరో దీనికి బలియై పోతారుగాన సంఘాలన్నీ దీనికి వ్యతిరేకంగా ఆందోళన చేయాలని కోరుతున్నాను.

— ఎం. శేషాచలపతి, విద్యానగర్.

## ఉత్తేజం కల్గించిన నల్గొండ ధర్నా

నల్గొండ జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు శ్రీ పి. కృష్ణమూర్తిగారి అధ్యక్షతన ధర్నా జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.కె.వెంకటస్వామి ధర్నా ప్రారంభించారు. సోదర సంఘాలకు చెందిన శ్రీయుతులు సి. రామయ్య (తెలంగాణా ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సంఘం), డి. పర్వతాలు, గులాం ముస్తఫా, రమేశ్, శ్రీనివాసరావు (యమ్. యల్. ఎ.) మొదలగువారు సందేశాలిచ్చారు. ప్రతినిధివర్గం కలెక్టరును కలిసి మెమోరాండమిచ్చి చర్చించింది. శిబిరంలో ఉపాధ్యాయులు ఉత్సాహంతో నినాదాలిచ్చారు. ఇంత క్రమశిక్షణతో ఇలాంటి ధర్నా పట్టణానికే అపూర్వమైనది. శ్రీ పి. సత్యనారాయణ వందన సమర్పణతో ధర్నా ముగిసింది. దీనిలో 50 మంది పాల్గొన్నారు.

— ఈ విధంగా యు.టి.యఫ్. ప్రారంభించిన దశలవారీ ఆందోళన కార్యక్రమంలో సన్నాహదశగా వేలాది టీచర్లు పాల్గొని తరువాతి బృహత్తర పోరాటానికి తమ సంసిద్ధత తెల్పటం జరిగింది.

**చెన్నేకొత్తపల్లి సమితి :** అనంతపురంజిల్లా చెన్నేకొత్తపల్లి సమితిలో అనేక సంవత్సరాలుగా పేరుకొనిపోయిన అపరిష్కృత సమస్యల పరిష్కారంకోసం జిల్లా యు. టి. యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వెంకటసుబ్బయ్య సమితి ఆఫీసుముందు 11-3-78 నుండి నిరాహారదీక్ష సాగించుటకు నిర్ణయం జరిగి సమితి అధికారులకు నోటీసు ఇవ్వబడింది.

## ఐక్య ఉపాధ్యాయ

(వార్తాపత్రికల రిజిస్ట్రేషన్ 4వ ఫారం, 8వ నిబంధననుసరించి)

1. ప్రచురణ స్థలం : విజయవాడ
2. మాసపత్రిక :
3. ముద్రాపకుని పేరు : మైనేని వెంకటరత్నం
   జాతి : భారతీయుడు
   చిరునామా : అకులవారి వీధి, విజయవాడ-2
4. ప్రచురణకర్త పేరు : మైనేని వెంకటరత్నం
   జాతి : భారతీయుడు
   చిరునామా : అకులవారి వీధి, విజయవాడ-2
5. సంపాదకుని పేరు : మైనేని వెంకటరత్నం
   జాతి : భారతీయుడు
   చిరునామా : అకులవారి వీధి, విజయవాడ-2
6. భాగస్వాములు : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, విజయవాడ-2 పక్షాన నడుపబడుచున్నది.

పైన పేర్కొన్న విషయములన్నియు యదార్థములు

విజయవాడ (సం) మైనేని వెంకటరత్నం.

1-3 ప్రచురణ కర్త.

IUVOIA135

IKYA UPADHYAYA

Life Subscription 116-00
Yearly .. 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదక వర్గం.
మైనేని వెంకటురత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటుస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 4 మార్చి 1978 సంచిక 3

# నూతన ప్రభుత్వ కర్తవ్యాలు

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారటం సహజం. ప్రభుత్వాలు మారినా విధానాలు మారటంలేదనేది మన అనుభవం. అయినా మనం ఆశావాదులం. సమస్యా పరిష్కారానికి సంఘటిత శక్తితప్ప మరో మార్గంలేదని విశ్వసించేవాళ్ళం.

ముప్ఫయి సంవత్సరాల స్వతంత్రభారతంలో మన రాష్ట్రంలో చాలా ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి. ఎందరో ముఖ్య మంత్రులు, విద్యామంత్రులు అయ్యారు. అయితే వారందరూ ఒక మూసలోనివారే. ఒక పార్టీకి చెందినవారే. ప్రస్తుతం అధికారానికి వచ్చిన ప్రభుత్వం కూడా ఆ తాను ముక్కే! అందుకని తెరమీదికి ఏ బొమ్మలువచ్చినా మనం మన కాళ్ళమీద నిలబడాల్సిందే! ఏ కోర్కెలనైనా సంఘటితశక్తితో పోరాడి సాధించుకోవాల్సిందే! ఆ విషయంలో మనకు ఏ భ్రమలూ లేవు.

## సంపాదకీయం

ఏ దేశంలోనైనా, ఏ పాలకవర్గం అధికారంలో ఉన్నా సామాన్య ప్రజల సాంఘిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి పూను కోనిదే, సమూలమైన మార్పులు తేనిదే విద్యారంగ సమస్యలుకూడా పరిష్కరించబడవు. ఇది నిత్య సత్యం.

బలహీన వర్గాల్ని ఉద్ధరిస్తామని అధికారంలోకి వచ్చినవారు ముందుగా ఆ వర్గాల సాంఘిక, ఆర్థిక సమస్యల్ని పరిష్కరించాలి. ఆ పునాదిపై విద్యారంగాన్ని పునర్నిర్మించాలి. ఆకలితో మాడుతున్న వాడికి అక్షరమ్ముక్క అబ్బదు. విలువ నీడలేని వాడికి విద్యా గంధం సోకదు. అందువలనే లక్షలాదిమంది సగంలోనే చదువు ఆపేస్తున్నారు. కోట్లాదిమంది నిరక్షరాస్యులుగా మిగిలిపోతూనే ఉన్నారు. నిరుద్యోగంతో సతమతమౌతూనే ఉన్నారు. నిత్యం అన్ని విధాలా అణగద్రొక్కబడుతూనే ఉన్నారు.

పోనీ వాగ్దానాలేమైనా తీర్చారా?

—పదేండ్లలో బడియీడుగల పిల్లలందరినీ నిర్బంధ విద్యా విధానంద్వారా పాఠశాలల్లోకి తీసుకురావాలనే రాజ్యాంగ లక్ష్యం ముప్ఫయ్యేళ్ళు గడిచినా అలాగేవుంది.

—నిరక్షరాస్యత, నిరుద్యోగం పెరిగిపోతూనేవుంది.


—ఉన్నసౌకర్యాలు ఊడబెరకటమేగాక, అదనపు భారాలు మోపబడుతూనే వున్నాయ్.

—అడుగడుగునా, అన్నిస్థాయిల్లో వాగ్దానభంగాలు ఎదురవు తూనేవున్నయ్.

—ఉన్నట్రయినింగు పాఠశాలల్ని ఎత్తివేసి, ఖాళీలు నింప కుండా కావాలని కొరత సృష్టించి, దానికి సాకుగా ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిపెంచి విద్యారంగాన్ని తీవ్రసంక్షోభంలో ముంచటం జరుగుతూనేవుంది.

ఈ సంక్షోభ పరిష్కారానికి మనం ఎప్పటికప్పుడు మార్గాల్ని చూపుతూనే వున్నాం. ఖమ్మం మహాసభ ద్వారా నిర్దిష్ట లక్ష్యాల్ని ఎలుగెత్తి చాటాము రాష్ట్రవ్యాప్త ధర్నా ద్వారా మొన్నమొన్ననే దిక్కులు పిక్కటిల్లేట్లు వివిధ సమస్యల్ని పాలకుల దృష్టికి తెచ్చాం కూడా.

కాన నూతన ప్రభుత్వం ఈ సమస్యల పరిష్కారానికి పూను కోవాలనీ, ఉపాధ్యాయ వర్గం మరింత జాగ్రుతమై, పీడిత ప్రజల అండదండల్తో వాటిని సాధించుకోవాలని మళ్ళీమళ్ళీ జ్ఞాపకం చేస్తూ, ఆ కర్తవ్య పథంలో యు.టి.యఫ్. అగ్రభాగాన నిలబడి పోరాడు తుందనీ, ఐక్యోద్యమమే దానికి శరణ్యమనీ, దానికి అంతా తోడ్పడా లనీ, ఈ సందర్భంలో విద్యారంగ శ్రేయోభిలాషులందరికీ, విజ్ఞప్తి చేస్తున్నాం. ★



# వార్తాప్రపంచం

## నిరుద్యోగ భృతి కల్పిస్తూ పశ్చిమబెంగాల్ వామపక్ష ప్రభుత్వచర్య

భారత దేశంలో ఇప్పటివరకూ ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వమూ కల్పించని నిరుద్యోగ భృతి పశ్చిమబెంగాల్ వామపక్ష ప్రభుత్వం కల్పిస్తూ దానికి బడ్జెట్ లో తొమ్మిదికోట్లరూపాయలు కేటాయించింది.

ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో ఉద్యోగంకోసం తప పేర్లను నమోదు చేసుకొని అయిదేండ్ల పైబడిన, ఉద్యోగాలు రాని వారందరికి ప్రభుత్వం ఈ నిరుద్యోగభృతి ఇస్తుంది. వారందరికీ నెలకు రు.50/- చొప్పున ఉద్యోగం లభించేవరకూ యీసాయం లభిస్తుంది. ఈ రకమైన నిరుద్యోగభృతి యీ సంవత్సరం లక్ష యాభై వేల మందికి అందుతుంది.

అయితే ఆ నిరుద్యోగికి సంబంధించిన కుటుంబానికి నెలకు రు. 500 లకు పైబడి ఆదాయం ఉండరాదు. ప్రాథమిక విద్య గరపటం లేదా ఆరోగ్య విషయాలను ప్రజలకు బోధించుటం, మురికిపేటల్లో సేవచేయటంలాంటి సాంఘిక సేవా కార్యక్రమాలు సాయం అందే ఆ నిరుద్యోగి వారంలో రెండురోజులైనా చేయాల్సివుంటుంది.

## విద్యాభ్యాసం పూర్తి కాగానే ఉద్యోగవసతి కల్పించాలి

### ఒరిస్సా రాష్ట్ర విద్యాసదస్సు డిమాండ్

ఒరిస్సారాష్ట్ర యస్. యఫ్. ఐ. ఆధ్వర్యాన జనవరి 20 నుండి మూడు రోజులపాటు కటక్‌లో విద్యాసదస్సు జరిగింది. దానిలో విద్యార్థి నాయకులతోపాటు అఖిల బెంగాల్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి అనిలాదేవి, పత్రిక సబ్‌ఎడిటర్ అమితవసేన్, అఖిల ఒరిస్సా టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి అవనీబరాల్ ఇంకాపలువురు ప్రసిద్ధవిద్యావేత్తలు పాల్గొన్నారు.

అన్ని రంగాలలో విద్య విస్తరించాలనీ, అన్నిస్థాయిలలోను మాతృభాషలోనే విద్యాభ్యాసం జరగాలని, విద్యాభ్యాసం పూర్తయిన వెంటనే ఉద్యోగం కల్పించాలనీ లేదా నిరుద్యోగభృతి ఇవ్వాలని ఆ సదస్సు డిమాడ్ చేసింది.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరో వాయిదా డి. ఎ.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 1978 జనవరి 1 నుండి మరో వాయిదా కరువుభత్యం చెల్లించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. జీవనవ్యయ ప్రమాణసూచిక 320 కి చేరినందున ఈ నిర్ణయం తీసుకోబడింది. ఈ వాయిదాలో కనీస డి.ఏ. చెల్లింపు నెలకు రు. 7, గరిష్ఠ చెల్లింపు రు. 37 ఉంటుంది.

## అన్ని స్థాయిల్లోనూ బోధనా భాషగా మాతృభాషే ఉండాలని ప్రధాన మంత్రి ప్రకటన

మార్చి 1 న న్యూఢిల్లీలో జరిగిన భారతీయ అధికార భాషల మహాసభను ప్రారంభిస్తూ భారతప్రధాని శ్రీ మొరార్జీ అన్నిస్థాయిల్లో మాతృభాషలే బోధనా భాషలుగా ఉండితీరాలని, ఇందుకోసం దేశంలోని ప్రాంతీయ భాషలన్నిటినీ అభివృద్ధిపరచాలనీ ఉద్ఘాటించారు.

## మధ్యప్రదేశ్ ప్రభుత్వ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభ

గ్వాలియర్‌లో మార్చి 18, 19 లలో జరుగు తమ రాష్ట్ర మహాసభకు వచ్చి సందేశమీయవలసిందిగా మధ్యప్రదేశ్ ప్రభుత్వ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వాకార్‌సిద్ధికి యు.టి.యఫ్.కు ఆహ్వానం పంపేరు.

## ఆంధ్రప్రదేశ్ నూతన శాసనసభ

| పార్టీ పేరు | పోటీ చేసిన స్థానాలు | గెలిచిన స్థానాలు |
|---|---|---|
| కాంగ్రెస్ (ఐ) | 294 | 175 |
| జనతా | 269 | 60 |
| కాంగ్రెస్ | 256 | 30 |
| మార్క్సిస్టు | 22 | 8 |
| కమ్యూనిస్టు | 33 | 6 |
| యం. యల్. | 20 | 1 |
| స్వతంత్రులు | 622 | 14 |
| | | 294 |

## శ్రీ బొద్దులూరి సత్యనారాయణగారి స్మారక సభ

శ్రీ బొద్దులూరి సత్యనారాయణ ప్రముఖ మేధావి. తులసీ గణిత రచయిత. గుంటూరు జిల్లాలో పేరుగన్న హెడ్మాష్టరు.ఆయన పెదకూరపాడు జడ్.పి. హైస్కూలు హెడ్మాష్టరుగా పనిచేస్తూ ఇటీవల ఆర్థిక బాధలవల్ల, అనారోగ్య పరిస్థితులవల్ల మృత్యువాత పడ్డారు. ఆయన మరణం జిల్లా ఉపాధ్యాయవర్గాన్ని విచారసాగరంలో ముంచింది.

11-3-78 న పెదకూరపాడులో శ్రీ గవిని సీతారామయ్య (రిటైర్డ్ హెడ్మాష్టర్) గారి అధ్యక్షతన జరిగిన స్మారకసభకు జిల్లా నలుమూలల నుండి వందలాది ఉపాధ్యాయులువచ్చారు. యు.టి.యఫ్ తరపున శ్రీ టి. అంజిరెడ్డి హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. పలువురు శ్రీ సత్యనారాయణగారితో గల తమ పరిచయాలను, ప్రత్యేక గుణాలను వివరించి తమ సంతాప సానుభూతుల్ని తెల్పారు. జిల్లాలో పదవతరగతి పబ్లిక్‌లో గణితంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వచ్చిన వారికి శ్రీ సత్యనారాయణగారి పేర గోల్డ్‌మెడల్స్ ఇవ్వటానికి ట్రస్ట్ ఏర్పాటుకు కృషి జరుగుతున్నది. అప్పటికప్పుడు దాతలు వెయ్యి రూపాయల విరాళం ప్రకటించటం జరిగింది.

**సన్మానం :** అమలాపురంలో సెయింట్. జాన్స్ హైస్కూలులో ఆర్ట్ మాష్టరుగా పనిచేస్తున్న ప్రముఖచిత్రకారులు శ్రీ ఉంద్రు ఆశీర్వాదంగారికి కోనసీమ కళావాహినివారు ఘనంగా సన్మానించారు.

# గుసగుసలు

## ఖమ్మంజిల్లా విద్యాశాఖాధికారిణి అమానుష వైఖరి

19-2-78 న కొత్తగూడెం పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు కార్యాలయంలో రికార్డు అసిస్టెంటుగా పనిచేస్తున్న శ్రీ పి. వెంకయ్య వ్యాధిగ్రస్తుడై మరణించాడు. ఆయన బీద హరిజనుడైన ఉద్యోగి. అంత్యక్రియలకుకూడా డబ్బులేక, శవం స్వగ్రామంచేరే విధానంలేక ఆయన కుటుంబం దుఃఖంతో అలమటించిపోతుంటే స్థానిక ఉపాధ్యాయ సంఘాలు ఆర్థిక సాయంజేసి కొంతవరకు ఆదుకోవటం జరిగింది.

ఆ సందర్భంలో స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో డి. యి. ఓ. గారు క్యాంపుచేసి ఉన్నట్లుతెలిసి యు. టి. యఫ్., యస్. టి. యు. ఉపాధ్యాయ సంఘాలవారు ఆ ఉద్యోగి మరణవార్త, కుటుంబ దీనస్థితి డి.యి.ఓ.గారి దృష్టికి తేవాలని, ఆఉద్యోగి అంత్యక్రియలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం ఇప్పించవలసిందిగా కోరాలని ఇంటర్వ్యూ అడిగేరు. రెండుగంటలు వేచిఉన్నా దర్శనం కాలేదు. మళ్ళీ రెండుగంటల తర్వాత వెళ్ళగా చిడిముడిపడుతూ ఇష్టంవచ్చినట్టు దుర్భాషలాడటం జరిగింది.

అది ఆదివారమట ! తాను ప్రయాణీకురాలిగా వచ్చిందట ; డి. యి. ఓ.గా రాలేదట ; చనిపోయిన ఉద్యోగికీ తనకూ డిపార్ట్‌మెంటల్‌గా గాని. మరొక రకంగా గాని సంబంధం లేదట ! సంఘ ప్రతినిధులతో మాట్లాడనవసరం లేదట ; దిక్కున్న చోట చెప్పుకోవాలట !

ప్రభుత్వ జీపులో ప్రయాణం, అయిదురోజులుగా చుట్టుపట్ల అధికారిక పర్యటన; డ్రైవర్, క్యాంపుక్లర్కు హంగులన్నీ వెంటే ఉన్నయ్, మరిఆమె అధికారిణో ప్రయాణీకురాలో, ఉచితానుచితాలు తెలిసి మాట్లాడిందో తెలియక మాట్లాడిందో పాఠకులే గ్రహించాలి.

విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగి చనిపోతే ఆ శాఖకు చెందినఅధికారిణిగాన కనీస మానవత్వం చూపటం ధర్మం. అది లేకపోగా తనకెట్టి బాధ్యత లేదని సంఘప్రతినిధుల్ని బూకరించటం, తూలనాడటం దారుణం.

ఆమె అనుచిత వైఖరిని ఖండిస్తూ స్థానిక ఉపాధ్యాయ సంఘాలు నిరసన తీర్మానంచేసి ప్రభుత్వానికి పంపేరు. మరణించిన తన క్రింది ఉద్యోగిపట్ల ఏమాత్రం మానవత్వం గనపరచని ఆ అధికారిణి ప్రవర్తనపట్ల ఉద్యోగులంతా తీవ్ర మనస్తాపం పొందేరు. చివరికి తామే రు. 450 లు విరాళాలు సేకరించి ఉద్యోగి శవాన్ని అతని గ్రామానికి పంపారు.

## 4 నెలలుగా హిందీ పండిట్‌లేని హైస్కూలు

అమలాపురం తాలూకా దేవగుప్తం హైస్కూలునకు 4 నెలలుగా హిందీపండిట్ లేరు. 7, 10వ తరగతులకు పరీక్షలు మార్చి 30 నుండిమొదలు. దానితోవిద్యార్థులు, తల్లిదండ్రులు చాలా ఆందోళన చెందుచున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము గుర్తించి ఆ పోష్టు బర్తీ చేయాలని తూ. గో. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు కోరుతున్నారు.

నిజం కథ

## పొదుపు

— స్వామి

అదో శ్మశానాల సమితి

దానికి పిశాచాలరావు బి.డి.ఓ. ఢాకినీపతి యి.ఓ. దయ్యాలరావు, భూతలింగం వారి హంగుదార్లు. వాళ్ళది యధేచ్ఛారాజ్యం. ఇక గణాచారి, భజగోవిందం దళారీలుగా ఉండి అంతా కలిసి ఉపాధ్యాయుల్ని పీడించుకు తినటం మొదలెట్టేరు. సమితి సొమ్ము మంచినీళ్ళగా వాడుతూ, కంట్రాక్టర్ల దగ్గర గడ్డిమేస్తూ, పాఠశాలల విషయం వచ్చేసరికి పొదుపు గురించి తెగ ధర్మపన్నాలు చెప్తూ ఆడింది ఆటా, పాడింది పాటగా భేతాళ నృత్యం చేయసాగేరు.

ఓర్మికి కూడా హద్దుంటుందిగదా! సమితి టీచర్లు వాళ్ళబాధలు భరించలేక సంఘంగా ఏర్పడి ప్రతిఘటించసాగేరు. పెండింగ్ సమస్యలపై బి.డి.ఓకు ధర్నా నోటీసు ఇచ్చారు. దానితో బి.డి.ఓ, అతని హంగుదార్లు అగ్గిగుగ్గిలమైపోయి టీచర్లపై విరుచుకుపడ్డారు.

వాళ్ళ ఉడతఊపులకి బెదరక టీచర్లు చైతన్యంతో ధర్నాకు పూనుకొన్నారు. ఆ శిబిరం చూసేసరికి అధికార్లు గంగవెర్రులెత్తిపోయారు. దిక్కులు పిక్కటిల్లే నినాదాలు మిన్నుముట్టేకొద్దీ ఉగ్రావతారాలు ధరించారు.

క్రమశిక్షణపేరిట ధర్నాలో పాల్గొన్న టీచర్ల జీతాలు కట్ చేయమనే ఉత్తర్వులు వెలువడ్డాయి. జీతాల బిల్లులు ధర్నాకుముందే వచ్చిన కారణంగా ఒకరోజు మినహాయించి చలానాకట్టమని ఆదేశమిచ్చారు.

మినహాయించింది ఒకరోజు జీతం. దాన్ని ట్రజరీకి చేర్చటానికి ఒకరోజు ఆన్‌డ్యూటీ, పదిరూపాయల టి. ఎ. బిల్లు. టీచర్ల ఆందోళనతో మళ్ళీ ఆ జీతం చెల్లించక తప్పలేదు. మళ్ళీదాన్ని విత్‌డ్రా చేయటానికి ఒకరోజు ఆన్‌డ్యూటీ.... టి. ఎ. బిల్లూ!

ఆహా ! ఏం పేరిగాడి పాలన !

ఓహో ! యేం పొదుపు !

★

## వెలిగించు!

—— ఈశ్వరవాక బాలయ్య.

వెలిగించు.... వెలిగించు
వెలిగించవయ్యా !
విజ్ఞాన దీపమ్ము
ఓ పంతులయ్యా

చిన్నబిడ్డల లేత హృదయాంతరములు
వన్నెవన్నెల ముద్దు ప్రమిదలే సుమ్ము !
ప్రమిదలందున సహజ తైలమ్మునుంచి
దీక్ష యనియెడు వత్తి నందులోనుంచి ॥వెలిగించు॥
నీచేతి దివ్వెలే జ్యోతులై నిలవాలి !
కొడిగట్టనట్టి దీపమ్ములై వెలగాలి !
గడియ గడియకు వెలుగు జిలుగులను కూర్చాలి
తడబడని యడుగులతో ముందుకే నడపాలి
॥వెలిగించు॥

# ప్రశ్నోత్తరాలు

### శ్రీ కె. శౌరి,

ప్రెసిడెంటు, యు. టి. యఫ్, విస్సన్నపేట సమితిశాఖ, కృష్ణాజిల్లా.

ప్రశ్న : నాన్‌గవర్నమెంటు పాఠశాలల ఉపాధ్యాయులు సర్వీసు నుండి రిటైరు కాబోయేముందు, నిలువలోనున్న ఎర్నుడు లీవును సరెండరుజేసుకొని, డబ్బుపుచ్చుకొనుటకు అవకాశమున్నదా?

జవాబు : లేదు. అట్టి అవకాశసాధనకు శక్తివంతంగా పోరాడుతున్నాం.

ప్రశ్న : ఏప్రిల్ 24 నుండి 30 వ తేదీ లోపుగా సర్వీసు నుండి రిటైరుఅయిన ఉపాధ్యాయులకు వేసవిశెలవుల జీతంవస్తుందా?

జవాబు : తప్పక వస్తుంది. రిటైరు అగు ఉపాధ్యాయులు అనగా రూల్సుమేరకు సర్వీసు పూర్తిజేసిన పర్మనెంటు ఉపాధ్యాయులు - అటువంటివారు మీరుచెప్పిన తేదీలలో సర్వీసు నుండి రిటైరు అయినప్పుడు వేసవిశెలవుల జీతము మంజూరు అగుటకు అభ్యంతరములు లేవు.

ప్రశ్న : ఒక ఉపాధ్యాయుడు 1949 ఏప్రిల్ నుండి 1950 నవంబరు 20 వతేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లాలోని ఒక ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసి, తదుపరి ఆ సంవత్సరము నవంబరు 21వ తేదీ నుండి యిప్పటి వరకును కృష్ణాజిల్లా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్నారు. ఈ ఉపాధ్యాయునికి వున్న ఎయిడెడ్ సర్వీసును పెన్షన్‌ను నిర్ణయించుటకు పరిగణలోకి తీసుకొను అవకాశమున్నదా?

జవాబు: ఉన్నది. 1961వ సంవపు "ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ ప్రావిడెంటు ఫండు కమ్-పెన్షన్ మరియు గ్రాట్యూటీ రూల్సు 3వ చాప్టరు 6వ నిబంధనలో ' In Calculating qualifying service under all managements viz Government, Local Bodies and Aided shall be taken into account" అనియున్న ఆదేశమును పరిశీలించండి.

### చెరుకూరి ఐజయ్య, కుంకలమర్రు, ప్రకాశంజిల్లా,

ప్రశ్న : సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడు, తగినంత సర్వీసు కలిగియుండి, బి. ఏ. పరీక్ష ప్యాసైన యెడల, బి. యిడి. ట్రైనింగ్ లేకుండానే బి.యిడి. అసిస్టెంటుగా ప్రమోటు చేయబడుటకు వీలున్నట్లుగా వార్తాపత్రికలలో ప్రకటించబడినదని, నా మిత్రులు కొందరు చెప్పియున్నారు. అది వాస్తవమేనా ? దానికి సంబంధించిన జి. ఓ. యున్న యెడల తెలుపండి.

జవాబు : అటువంటి జి. ఓ. యేదియును లేదు.

### శ్రీ బి. యస్. యన్. మూర్తి,

మంగలపల్లి, యమ్. నగర్ జిల్లా

ప్రశ్న : నేను యస్. జి. బి. టి అర్హతగల ఉపాధ్యాయుడను. తే 1-12-1971న, ఒక ఎయిడెడ్ పాఠశాల విద్యాకమిటీచేత ఉపాధ్యాయునిగా నియమించ బడితిని. దాదాపు 8 సంవత్సరముల తరువాత తే 11-12-1974న, ప్రభుత్వ ఆదేశము మేరకు, ఆ పాఠశాలను, జిల్లాపరిషద్ స్వాధీన పర్చుకొన్నది. నా సాధారణ యింక్రిమెంట్లు పేఫిక్సేషన్ యథాప్రకారము మంజూరు అగుచున్నప్పటికిని నాకు యింతవరకును, సర్వీసు రెగ్యులరైజేషను, ప్రొబేషను డిక్లరేషను, కన్ఫరమేషన్ జరుగలేదు. నేను ఏవిధముగా నా సర్వీసును క్రమబద్ధం చేసుకొనవలెను ? వివరముగా తెలుపగలరు.

జవాబు : 11 సంవత్సరములకు పైగాయున్న మీ సర్వీసే మీరు పర్మనెంటు స్టేటస్‌లో యున్నట్లు ఋజువు చేస్తున్నది. మీరు మొదట పనిచేసిన ఎయిడెడ్ పాఠశాల మేనేజిమెంటు, ఒక సంవత్సర కాలము మిమ్ములను ప్రొబేషనుమీద పనిచేయించి ఆ కాలము పూర్తయిన పిదప మీరు తృప్తికరముగా ప్రొబేషను పూర్తిజేసినట్లుగా ప్రకటించి, తదుపరి మిమ్ములను కన్ఫరమ్ చేయవలసియుంది. అట్లు జరిగినదో లేదో ఒకసారి మీ సర్వీసు రిజిష్టరును పరిశీలించండి. ఒకవేళ జరుగని యెడల, ప్రస్తుతము పనిచేస్తున్న మేనేజిమెంటు దృష్టికి ఈ అన్యాయమును తీసుకొనివచ్చి మీకు కన్ఫరమేషన్ జరుగునట్లుగాచూచుకొని న్యాయమును పొందండి.

### శ్రీ యం. రామకృష్ణారావు, ఇనగల్లు ప్రకాశంజిల్లా.

ప్రశ్న : మాది ఒక ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూలు. మా పాఠశాల మేనేజిమెంటు, యీ పాఠశాలను నిర్వహించలేక 4 నెలల క్రితం మేనేజిమెంటును వదులుకొన్నారు. ఉపాధ్యాయుల డి. ఇ. ఓ. గారిని కలుసుకొనగా మా జీతములు, వ్యక్తిగతమైన బిల్లులద్వారా బట్వాడా చేస్తున్నారు. ఇటీవల మా డిప్యూటీ ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సు ఆఫీసునుండి మాకువచ్చిన మెమోలో ప్రతి ఉపాధ్యాయుణ్ణి సమితిలో కలియుటకు అభ్యంతరమా ? సమితిలో కలిసిన యెడల, జూనియరు రాంకునం దుండుటకు మీరు యిష్టపడెదరా ? అని అడిగినారు. సమితిలో కలియుటకు మాకు అభ్యంతరము లేదుగాని, మా పాఠశాల ఇనస్పెక్టరుగారు అడిగిన ప్రశ్నను బట్టి మా సీనియారిటీకి దెబ్బ తగులగలదేమోయని భయపడుచున్నాము. తగు సలహాయిచ్చి తోడ్పడండి.

జవాబు : మీ రేంజి డిప్యూటీ ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సు సమితిలో కలిపినయెడల, జూనియరు రాంకు నందుండుటకు మీరు యిష్టపడెదరా ? అని మీ ఉపాధ్యాయులను అడిగిన ప్రశ్నను పరిశీలించినపుడు యిది ప్రభుత్వ విధానమునకు అనుగుణముగా లేదు. ఇట్లు స్వాధీనముచేసుకొన్న ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల సీనియారిటీ విషయములో ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు రిట్ పిటీషన్ నెం. 11/1965 పై యిచ్చిన జడ్జిమెంటు ఆధారముతో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మెమోరాండము నెం. 1353-హెచ్ 2-68-13 తే 5-5-70 ద్వారా "for drawing a common seniority for teachers in special schools and ordinary schools the special Elementary school teachers may be allowed to count for weightage their entire service under private management if there is adequate proof of it" అని జారీచేసిన ఆదేశముమేరకు స్వాధీనము చేసుకోబడిన ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల సీనియారిటీని నిర్ణయించుటకు వారి ఎయిడెడ్ స్కూలులోని మొత్తం సర్వీసును పరిగణనలోనికి తీసుకొనవలసియుంది - ఈ స్థితి అధికారులకు తెల్పి రూల్సు ప్రకారం చేయమనండి.

★




# సూర్య కుటుంబము - తోకచుక్కలు

సేకరణ —స్వామి

తోకచుక్కలకంటె ముందు సూర్యకుటుంబము ఊహాచిత్రమును గురించి ఆలోచిద్దాం.

సుమారు 8½ లక్షలమైళ్ళ వ్యాసంగల సూర్యబింబాన్ని ఒక గుమ్మడికాయఅంత వూహించుకుందాం. అప్పుడు దానికి 20 గజాల దూరంలో బుధుడు ఒకచిన్న ఆవగింజగా, సూర్యునికి 37 గజాల దూరంగా శుక్రుడు కందిగింజగా, తరువాత 79 గజాల దూరంలో కుజుడు ఒక పెద్దఆవగింజగా, 270 గజాల దూరంలో గురుడు ఒక పెద్ద నిమ్మపండుగా, 490 గజాల దూరంలో శని మరొక నిమ్మపండుగా, 990 గజాల దూరంలో యురేనస్ ఒక రేగుపండుగా, 1550 గజాల దూరంలో నెప్ట్యూన్ మరొక రేగుపండుగా, 2040 గజాల దూరంలో ప్లూటో ఒకచిన్న ఆవగింజగా వూహించుకొని, ఇవన్నీ అ గుమ్మడికాయచుట్టు 2¼ మైళ్ళ క్త్రైవారంలో పరిభ్రమిస్తున్న వనుకొంటే, సూర్యకుటుంబ పరిమాణం, వాటి వ్యత్యాసాలు మనం అర్థం చేసుకోగలం. ఇక ఉపగ్రహాలు, తోకచుక్కలు, ఉల్కలు, మనం, అబ్బో.... ఊహించలేం.

**తోకచుక్కలు :** మనం ఇటీవల రెండు తోకచుక్కలను చూశాం అవి సూర్యోదయానికి ముందు ఈతరుప్పలా పొడవుగా తేజోవంతంగా ప్రకాశిస్తూ కనిపించాయి. అవి కూడా సూర్యకుటుంబానికి చెందినవే. అవి సూర్యునిచుట్టు తిరుగుతూ భూమికి దగ్గరగా వచ్చినపుడు మాత్రమే మనకు కనిపిస్తాయి. అట్టి తోకచుక్కలు కోట్లాది గలవు.

తోకచుక్కలో ద్రవ్యరాశి చాల తక్కువ. నీరు, వాయువులు సూర్యునికి దూరంగా వున్నపుడు తోకచుక్కలో గడ్డకట్టి వుంటుంది అందులో ఉల్కలు కూడా వుంటాయి. తోకచుక్క సూర్యునికి దగ్గరగా వచ్చినపుడు అందలి మంచు కరిగి వాయువులు విడిపోయి తోకలుగా సూర్యునికి వ్యతిరేకదిశలో ఏర్పడి అప్పుడు దానిపైబడిన సూర్యకాంతివలన మనకు తేజోవంతంగా కనిపిస్తాయి. సూర్యునికి తిరిగి దూరమయ్యేకొద్ది, తోకచుక్క ఘనీభవించును. అప్పుడు పొడవైన దానితోక, తిరిగి తలలోకిరాక తోకచుక్కనుండి శాశ్వతముగా విడిపోవును. ఇలా తోకచుక్క సూర్యునిచుట్టూ 100 లేక 200 సార్లు తిరుగునప్పటికి, సూర్యునికి దగ్గరగావచ్చు ప్రతిసారి కొంత పదార్థము కోల్పోయి చివరకు పూర్తిగా అంతరించిపోవును.

# విడ్డూరపు ఉత్తర్వులు

....వాసుకృష్ణయ్య, నంద్యాల.

ఈ మధ్య మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు జి. ఓ. యం. యస్. నెం. 928, 13-9-1977 తేదీనందు సెకండరీ గ్రేడు టీచర్లుగా పనిచేయుచు అదనపు యోగ్యతలు కలిగినందుకు అనగా బి. ఎ. ప్యాసైన ఒక ఇంక్రిమెంటును, బి. ఇడి ప్యాసైన మరొక ఇంక్రిమెంటును 1-1-1974 నుండి ఇచ్చునట్లును, రొక్క రూపములో 1-5-1975 నుండి యిచ్చునటుల ఉత్తరువులను జారీచేసి యున్నారు. సెకండరీ పాఠశాలల్లో పనిచేయు బి. ఇడి అసిస్టెంట్లకు యం. ఎ. ప్యాసైన యెడల ఒక అదనపు ఇంక్రిమెంటును, యం. ఇడీ. ప్యాసైన యెడల ఇంకొక ఇంక్రిమెంటును యిచ్చుటకు ఉత్తర్వులిచ్చి యున్నారు. ఇది చాలా సమంజసము. హర్షించదగ్గ విషయమే.

కాని, ఈ ప్రభుత్వ ఉత్తర్వును అమలుజరిపి ఉత్తర్వులు జారీచేయుటకు సిద్ధముగానున్న శుభసమయమున మరొక ప్రభుత్వ ఉత్తర్వు అకస్మాత్తుగా ఊడిపడింది. అది జి. ఓ. యం. యస్. నెం. 1120 ది 7-12-1977. ఇందులో చాలావిడ్డూరమైన విషయము లున్నవి. 1-1-1974 నాడుకాని అంతకు ముందుకాని ఆ అదనపు యోగ్యతలు కలిగియున్నవారికి మాత్రమే ఆ అదనపు యింక్రిమెంట్లు తీసికొనుటకు అర్హులని దానిలోఉన్నది. ఇది చాలా అన్యాయం. 1-1-1974 తర్వాత అదనపు యోగ్యతలు కలిగినవారు ఈ అదనపు ఇంక్రిమెంట్లకు అర్హులుకావనుట హాస్యాస్పదము. అంతేకాదు 1-1-1974 తర్వాత ఉద్యోగములో చేరిన వారికికూడా ఇవివర్తించవని యున్నది ఇది చాలా దారుణం. ఏదిఏమైనా 1-1-1974 తర్వాత అదనపు యోగ్యతలు కలిగినవారు కూడా వారు "అపాయింట్" అయిన తేదీనుండి ఈ అదనపుయోగ్యతలు పొందునటుల ప్రభుత్వ ఉత్తర్వులను సవరించుటకుగాను ప్రభుత్వంపై తగినవత్తిడి తీసికొని రావలసినదిగా కోరుతున్నాను,

★

---

హేలీస్ తోకచుక్క 1910 లో కనిపించింది. తిరిగి 76 సం॥ రాలకు కనిపిస్తుంది. అలాగే కొహుటెక్ తోకచుక్క 1973 లో కనిపించింది. అది తిరిగి 75 సం॥లో కనిపిస్తుంది. 1976 లో ఒక తోకచుక్క కనిపించింది. తోకచుక్కలు సూర్యునిచుట్టూ నిర్దిష్ట కక్ష్యలో తిరుగుతూ వందలు, వేలు, లక్షల సం॥ల కొకసారి మనకు కనిపిస్తున్నవి. మనము ఒకసారి చూచిన తోకచుక్కలు మరి చూడలేము.

**ఉల్కలు :** చీకటి రాత్రులు నిర్మలాకాశంలో ఏవో చుక్కలు రాలిపడుతున్నట్లు మనకు కనపడతాయి. వాస్తవానికవి చుక్కలుకాక, చిన్న, పెద్ద రాళ్ళలాంటి ఉల్కలు, చిన్న యిసుక రేణువులంతకూడా వుండవచ్చు. కొన్ని పెద్దవి టన్నులబరువుపైగా కూడా వుండవచ్చు.

తోకచుక్కలు కరిగినపుడు అందలి ఉల్కలు వాటితోకలలో కొన్ని మిగిలిపోయి కోట్లాది వుంటాయి. అవి భూమి వాతావరణములో ప్రవేశించినపుడు వాటివిపరీతమైన వేగమునకు వాతావరణములో భస్మమైపోతాయి. అలా కాలిపోయే ఉల్కలు ఎంతో తేజోవంతంగా మనకు కనపడతాయి. అలాకాలిపోగా యింకా మిగిలిన పెద్ద ఉల్కలు కొన్నిభూమిపై పడ్డవికూడా వున్నాయి.




**కృష్ణా, గుంటూరు జిల్లాలకు :** జి.యం.సూర్య నారాయణ, గ్రేడ్ II తెలుగు పండిట్. పి. ఆర్. గవర్నమెంటు యు. పి స్కూలు, కాకినాడ, తూ. గో. జిల్లా.

**గుంటూరు జిల్లాకు :** ఎ. శామ్యూల్, బి. యిడి. యు. పి. స్కూలు, ఏటికొప్పాక, యలమంచిలి తాలూకా, విశాఖ జిల్లా.

**తూ. గో. జిల్లాకు :** (రాజోలు తాలూకాకు) ఓ.పాల్ (సోషల్ బి. యిడి.) పి. యస్. యు. పి. స్కూలు, సోమవరం-533 435, వయా జగ్గంపేట.

**కర్నూలుజిల్లాకు :** (పరిషత్ హైస్కూళ్ళకు, లేదా కోవెలకుంట్ల సమితికి, ఐ. ఫణిప్రసాద్, సెకండరీ గ్రేడ్, పి.యస్. యి. యల్, యి. స్కూలు, సంకలాపురం, సీతారామపురం పోస్టు డోన్ తాలూకా, కర్నూలుజిల్లా.

**గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలకు :** కె. వెంకటరమణ, సెకండరీగ్రేడ్, నల్లదానరపల్లె, నైలగొండ, వయా కొనకొండ్ల, గుత్తి తాలూకా, అనంతపురంజిల్లా.

**పశ్చిమ గోదావరి జిల్లాకు :** పి. వజ్రమ్మ, పి. యస్. యి. యస్, మట్టపల్లి, చీపురుపల్లి తాలూకా, శ్రీకాకుళంజిల్లా.

## మల్లాం హైస్కూలులో నూతన ప్రయోగాలు

తూ. గో. జిల్లా మల్లాం గ్రామంలోని శ్రీ బుర్రా అప్పల రాజు మెమోరియల్ జడ్.పి.హైస్కూలువిద్యార్థులు,ఉపాధ్యాయులు శ్రీ సి. హెచ్. నరసింహారావు (హెడ్మాష్టరు)గారి నాయకత్వంలో గత ఐదు సంవత్సరాలనుండి ఉత్పత్తి కార్యక్రమంతో కూడినవిద్యా విధానాన్ని ప్రయోగాత్మకంగా నిర్వహించారు. స్కూలుకు చెందిన రెండెకరాల ఆవరణలో ఫలసాయము తీసిసగం విద్యార్థుల దుస్తులు, పుస్తకాలు ఇతరపరికరాలకు, మిగిలిన నగం పాఠశాల అవసరాలకు ఉపయోగింప బడుతున్నది.

మార్చి 11న పాఠశాలలో జరిగిన విద్యానదస్సులో యు. టి. యఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. నారాయణరావు, శ్రీ ఎ. వెంకటస్వామి, జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ పి. బి. ముత్తారావు, శ్రీ వి. సూర్యనారాయణ రాజుగార్లు పాల్గొని పాఠశాలలో జరుగుతున్న ప్రయోగాన్ని కొనియాడారు. ఆహైస్కూలుకు చెందిన ఉపాధ్యాయులంతా యు. టి. యఫ్ లోచేరి తమ పాఠశాలను ప్రయోజనకరాలైన ప్రయోగాలకు కేంద్రంగా రూపొందించాలని దానికి అందరి సహకారం కావాలని కోరారు.

## గ్రేడ్ II భాషాపండితుల సమస్యలు

**—శ్రీ చావా ఉపేంద్రరావు, ఖమ్మంజిల్లా**

గ్రేడ్ II భాషాపండితుల కలవరపెడుతూఎన్నోఅపరిష్కృత సమస్యలు పేరుకొని ఉన్నాయి. వాటిల్లో మచ్చుకు కొన్ని ఉదహరిస్తాను.

**1. అదనపుఅర్హతలకు అదనపుఇంక్రిమెంట్లు:** ఇటీవల ప్రభుత్వంవారు సెకండరీ, బి. యి. డి. టీచర్లకు అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరుచేశారు. కాని బి. ఎ, బి. ఒ. యల్, విద్వాన్, యం. ఎ, యం. ఓ యల్, సాహిత్యరత్న అర్హతలుగల ద్వితీయశ్రేణి భాషాపండితులకు అ సౌకర్యం ఇంత వరకూ కల్గింపలేదు.

**2. సెలక్షన్ గ్రేడులు :** యస్. జి. బి. టి., బి. యిడి టీచర్లకు 1-4-74 నుండి ప్రీ రివైజ్డ్ స్కేల్సులోనే (అనగా 200-240, 230-480 వర్తించునట్లుగా) సెలక్షన్‌గ్రేడ్‌లు ఇవ్వబడినవి. గ్రేడ్ I భాషాపండితులకు, పి. యి. టి. క్రాఫ్ట్ టీచర్లకు మాత్రము 1-4-75 నుండి సెలక్షన్ గ్రేడులు మంజూరు చేశారు. వీరికి 1-4-74 నుండి అన్వయించక పోవటం ఒక అన్యాయం, గ్రేడ్ II భాషా పండితులకు యీ నాటికీ సెలక్షన్ గ్రేడ్‌లు ఇవ్వబడక పోవటం మరో దారుణ దుర్న్యాయం. హెచ్. జి. బి. టి. వారుకూడా ఇలాగే అన్యాయం పాలయ్యారు.

**3. గ్రేడ్ I పోస్టులలోకి అప్ గ్రెడేషన్ :** బి. యిడి. అర్హతగల యస్. జి. బి. టి. టీచర్లు ఏ స్థాయిగల పాఠశాలల్లో పనిచేస్తున్నా వారి పోస్టుల్ని అప్‌గ్రేడ్ చేసి బి. యిడి. స్కేలు ఇచ్చే ఉత్తర్వులు వెలువడ్డాయి కాని అదే బి. యిడి. అర్హతగల గ్రేడ్ II భాషా పండితులకు ఆ ఉత్తర్వు వర్తింపజేయ లేదు. పెక్కు ఉన్నత పాఠశాలల్లో గ్రేడ్ I పోస్టులు కల్పించే అవకాశాలుండగా అలా చేయటంలేదు.

**4.** (ఎ) రు. 130-240 ఆర్థికసదుపాయం 19-3-69 నుండి వర్తింపజేయకపోవటం ఇంకోసమస్య. భూషణ్ అర్హతగల గ్రేడ్ II హిందీ పండితులకు 1967 వరకు 100-135/150 స్కేలు ఇచ్చి, ఆ తర్వాత 80-135/150 స్కేలుకు దాన్ని తగ్గించారు. మళ్ళీ 20-8-71 నుండి 130-230/240 స్కేలు వర్తింపజేస్తూ గతంలో విధించిన స్కేలుతగ్గింపు సవరించారు. మరి 67 నుండి 71 వరకు వారికి న్యాయంగా రావలసిన స్కేలును ఏ కారణం లేకనే ఉపసంహరించి ఆర్థికంగా ఎంతో నష్టపరిచారు. దానిని రాబట్టుకోవాల్సి ఉంది.

(బి) డి.పి.ఒ.యల్ అర్హతగల గ్రేడ్ II తెలుగు పండితులకు 1969 కి పూర్వం 80-150 స్కేలు మాత్రమే ఇచ్చారు. కొన్ని జిల్లాల్లో పనిచేస్తున్న పండితులు హైకోర్టుకు వెళ్ళి 1969 నుండి 130-290/240 స్కేలు పొందేరు. కోర్టుకు వెళ్ళలేనివారు దిగువ స్కేలులోనే వుండిపోయారు. ఒకరికి ఒకన్యాయం. మరొకరికి ఇంకో న్యాయం.

తర్వాత ప్రభుత్వం డిప్. ఓ. యల్. అర్హతగల వారందరికీ 130-239/240 స్కేలును 1969 నుండి వర్తింపజేస్తూ ఆర్థికలాభం మాత్రం 2-2-76 నుండి మాత్రమే కల్గించింది. ఈవిధంగా అన్యా

యాలపాలైన వారందరికి 1969 నుండి ఆర్థికలాభం సాధించవలసి ఉంది.

**5. శిక్షణా సౌకర్యం:** ట్రైనింగ్ కానివారందరికి ఐదేళ్ళ కాలపరిమితి అపగా 1980 వరకు గడువు ఇవ్వబడింది. కాని హెచ్. యస్. సి. వారికి, మిడిల్‌వారికి, గ్రేడ్ II తెలుగు పండితులకు శిక్షణా కళాశాలలు లేవు. ఇచ్చిన కాలపరిమితి ముగియ వస్తూఉన్నది. నోరుకట్టి అన్నము ముందుపెట్టినట్లున్న యీవిధానం కలవరపాటుతప్ప, స్థిమితత్వం చేకూర్చటంలేదు. ఇప్పటికైనా యీ కేటగిరీ వారికి శిక్షణా కళాలలు స్థాపించేట్టయినా చూడాలి. గడువు పెంచేట్టయినా చూడాలి.

**6. ప్రమోషన్‌లు:** బి.యి డి అర్హతగల గ్రేడ్ II పండితులకు మాత్రమే పేనల్ హెడ్మాష్టర్ ప్రమోషన్ పొందే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని సీనియర్ పండిట్ ట్రయినింగు పొందిన గ్రేడ్ I భాషా పండితులకు కూడా (ఎకౌంట్ టెష్ట్ ప్యాస యినచో) కల్పించవలసిన అవసరం వుంది. పేరు మార్పులో తప్ప బి.యి.డి శిక్షణకు, పండిత శిక్షణకు తేడా ఏమీలేదు. కాన ఆ అవ కాశం వారికి కూడా కల్పించాలి.

## హిందీపండితుల ప్రవేశపరీక్షలు

అఫీసు అఫ్‌ది కమిషనర్ ఫర్ గవర్నమెంటు ఎగ్జామినేషన్స్ ఆంధ్రప్రదేశ్ హైద్రాబాద్‌నుండి యీక్రిందిప్రకటన వెలువడింది.

హిందీపండిట్సు ట్రైనింగు కోర్సుకు ప్రవేశపరీక్ష 30-4-78 తేదీ ఉదయం 10 గంటలకు వ్రాతపరీక్ష. 2 గంటలకు ఓరల్ పరీక్ష జరుపబడును పరీక్షకేంద్రాలు హైద్రాబాదు, విజయవాడ, కర్నూలు.

యీ పరీక్షకు దరఖాస్తులు పంపుటకు అర్హులు: దక్షిణభారత హిందీ ప్రచారసభ మద్రాసువారి ప్రవీణకి, హిందీప్రచారసభవిద్వాన్ వీటికి సమాన అర్హతగల ఇతర పరీక్షలు ప్యాసయివుండాలి.

దరఖాస్తు ఫారములు పై అడ్రసుకు మార్చి నెలాఖరులోగా చేరాలి. పరీక్ష ఫీజు రు. 5/- లు మార్చినెల 23వ తేదీలోగా ఈక్రింది హెడ్‌కు కట్టి అప్లికేషన్‌తో పంపాలి.

"077 Education B-Secondary Education
(09) Tution and Other Fees
(01) Examination Fees (Commissioner for Examinations)
(02) Other Fees.

అప్లికేషన్ ఫారములు 22 × 12 సెం. మీ. కవరుపై 25 పైసల స్టాంపు అంటించిన కవరుతో పై అడ్రసుకు దరఖాస్తు చేసిన పంపబడును.

## గుంటూరు జిల్లా యు. టి. యఫ్. శాఖ తరపున సి. డి. కై ప్రత్యేక కృషి

తుఫాను బాధితప్రాంతాలలో సి. డి. చెల్లింపు అర్డర్లురాగానే జిల్లా యు.టి.యఫ్. శాఖ తరపున శ్రీ బి. అంజిరెడ్డి, శ్రీ యస్.వి. బసవయ్య, శ్రీ ఆర్. గోపాలకృష్ణమూర్తి (ప్రధానోపాధ్యాయ సంఘం) గారితో కలిసి 25 డిశంబరు 78న జడ్. పి. శక్రటరీ, డిప్యూటీ శక్రటరీగార్లతో చర్చలు జరపగా స్టేట్‌మెంట్ కాపీ టైప్‌చేసి సిద్ధంచేశారు. ఆ కాపీ "మేము తీసుకెళ్తా"మని జిల్లా గిల్డు ప్రధాన కార్యదర్శి చేతబట్టుకొని హైదరాబాద్ వెళ్ళకుండా లక్నో వెళ్ళటం జరిగింది. తాముచేయక ఇతరులకు అడ్డంపడే ఆ తత్వం గ్రహించి 3-1-78 న మేనేజరుగారి నుండి టేబుల్‌కాపీ తీసుకొని, మళ్ళీ అందులోగల తప్పులు దిద్దించి ఆ కాపీని 6-1-78న జిల్లాశాఖ ప్రతినిధిగా శ్రీ యస్. వి. బసవయ్య స్వయంగా హైదరాబాద్ తీసుకువెళ్ళటం జరిగింది. అప్పటికి కూడా జడ్. పి. పంపిన కాపీ చేరకపోగా దగ్గరున్న కాపీయిచ్చి అధికార్లను సి. డి. విడుదలకై కోరేరు.

దానిపై 'అందరూ తుఫాను బాధితులే' అనే సర్టిఫికెట్టు, ఫారం 5 లో పంపాలనిచెప్పగా ఖర్చుని తలంచక జడ్.పి.కి ట్రంక్ కాల్ చేసి జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ రాయన్నగారి ద్వారా 9న ఆ వివ రాలు తెప్పించటం జరిగింది. అప్పుడు యల్. యఫ్. ఆఫీసరు ఎట్టి పరిస్థితులలోను 25-1-78 లోపల సి. డి. పంపుతామని వాగ్దానం చేశారు. వ్యక్తిగత స్టేట్‌మెంట్స్ లేకపోయినా గుంటూరు జిల్లా వరకు ప్రత్యేక పరిస్థితిగా పరిగణించి ఇస్తామని చెప్పారు. మరి ఎవరేమి అడ్డుపుల్లలు వేశారో అది ఆగిపోయింది. ఆ సమయంలో కొందరు జడ్.పి. ఆఫీసుకువచ్చి 'మేమువెళ్ళి త్వరగాతీసుకువస్తా'మని ఆథరైజేషన్ లెటర్ తీసుకు పెళ్ళారు. కాని అది హైద్రాబాద్ చేర లేదు. అడుగడుగునా అడ్డంకులుకల్పించే స్వార్థపరులు తాముచేయక, ఇతరుల్ని చేయనీయని స్థితిలో సి.డి. ప్రతిష్టంభనలో పడింది.

మరల శ్రీ రాయన్నగారు, శ్రీ యం.జె. మాణిక్యారావుగారు కలిసి యల్.యఫ్. వారిని కలియగా మళ్ళీ వ్యక్తిగత స్టేట్‌మెంట్లు కావాలనే విషయం లేకెత్తించారు. వాటిని త్వరలో పంపిస్తామని జడ్.పి. వారితో వ్రాయించుకు రమ్మన్నారు. శ్రీ రాయన్నగారు స్వయంగా గుంటూరువచ్చి హామీ వ్రాయించుకు పోయారు. మళ్ళీ 'హామీగాదు.... స్టేట్‌మెంట్స్ కావా'లనటంతో ఘర్షణజరిగింది. ఇలా యీ బుర్రాకసీలో సమయానికి ఇవ్వాల్సిన సి. డి. మళ్ళీ వాయిదా పడటం జరిగింది.

ఫిబ్రవరి 13న గుంటూరు ధర్నా సందర్భాన 18-2-78 కల్లా స్టేట్‌మెంట్స్ ఇస్తామని జడ్. పి. వారనడం, యు.టి.యఫ్. కార్య కర్తల సాయంతో వాటిని 20-2-78 కి పూర్తిచేయడం జరిగింది. 21-2-78న ఆ స్టేట్‌మెంట్స్ నంబూరు, హెడ్మాష్టరు శ్రీ యం. వి. సుబ్బారావుగారిద్వారా హైద్రాబాద్ తీసుకువెళ్ళాం. మరల డి. యస్ గారు కొన్ని సంతకాలు చేయాల్సి వచ్చింది. సమయానికి ఆయన అక్కడే ఉండటంతో ఆపని పూర్తయింది. వాటిని యల్.యఫ్ వారి కిచ్చి మొత్తం చెక్కుల్ని యు. టి. యఫ్ ద్వారా తెచ్చి జడ్. పి వారికివ్వటం జరిగింది. జరిగిన కథయిది.

ఇన్ని వ్యయప్రయాసలు, విపరీత శ్రమకోర్చి యు.టి.ఎఫ్. ద్వారా సాధించిన సి. డి. ని తగుదుమమ్మా అంటూ "మేమే అంతా సాధించా"మని ఉపాధ్యాయుల్ని మభ్యపరచటానికి కొందరు అనేక పాట్లు పడుతున్నారు. ఉపాధ్యాయుల కోసం ఎవరుపనిచేసినా హర్ష ణీయమే. కాని స్వార్థబుద్ధితో పెట్టిన ఆటంకాలు, చేస్తున్న ప్రచా రాలు గమనించాల్సిందిగా ఉపాధ్యాయుల్ని కోరుతున్నాం. అందుకే ఇంత వివరం తెలపాల్సి వచ్చిందనీ ఈ నెలలో అన్ని స్కూళ్ళకు సి. డి. చెక్కులద్వారా రాగలదనీ లంచగొండితనానికి ఎవరూ గురి కావలదనీ శ్రీ టి. అంజిరెడ్డి జిల్లా ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

★



# చెన్నుపాటి భవననిధి

గత నెల రు. 28,870_25

## నెల్లూరు జిల్లా

(శ్రీ వి. వెంకటేశ్వరరావు, ఇందుకూరుపేట సమితిశాఖ కార్యదర్శిగారి ద్వారా రు. 66/-)

| | |
|---|---|
| శ్రీ బండి బలరామిరెడ్డి | రు. 10_00 |
| శ్రీ సూరా నారాయణరెడ్డి | 10_00 |
| శ్రీ కె. ఆదిశేషయ్య | 16_00 |
| శ్రీ ఎ. సుందరరామయ్య | 5_00 |
| శ్రీ యస్. వి. రమణయ్య | 5_00 |
| శ్రీ సి. హరగోపాల్ | 5_00 |
| శ్రీ జి. గోపాలసుందరం | 5_00 |
| శ్రీ యి. రమణయ్యనాయుడు | 5_00 |
| శ్రీ గంపా వెంకటేశ్వరరావు | 5_00 |

## వరంగల్ జిల్లా

(శ్రీ కె. భద్రయ్య, నర్సంపేట ద్వారా రు. 55/-)

| | |
|---|---|
| జడ్. పి. హైస్కూలు, గురిజాల | రు. 25_00 |
| శ్రీ జి. సమ్మయ్య | 10_00 |
| శ్రీ గోపాల్ | 5_00 |
| శ్రీ పద్మనాభమూర్తి | 5_00 |
| టి. నర్సింపేట | 5_00 |
| శ్రీ కృష్ణమూర్తి, చెన్నారావుపేట | 5_00 |

## ఆదిలాబాద్ జిల్లా

(శ్రీ యం. వీరారెడ్డి, పాతమంచిర్యాల ద్వారా రు. 53)

| | |
|---|---|
| శ్రీ యం. వీరారెడ్డి, పాతమంచిర్యాల | 16_00 |
| శ్రీ జి. వెంకటరామయ్య | 16_00 |
| శ్రీ ఐ. లక్ష్మీనారాయణ, రంగంపేట, మంచిర్యాల | 16_00 |
| శ్రీ డి. ప్రభాకరరావు, పాతమంచిర్యాల | 5_00 |

## ప. గో. జిల్లా

| | |
|---|---|
| శ్రీ వి. శ్రీరామమూర్తి, మొగల్తూరి సమితి | 25_00 |

## విశాఖ జిల్లా

| | |
|---|---|
| శ్రీ ఎ. శేషగిరిరావు, సర్వసిద్ధి | 5_00 |


## తూ. గో. జిల్లా

(అమలాపురం సమితి, కొమరగిరిపట్నం సెంటర్ టీచర్ల విరాళాలు శ్రీ జి. రామమూర్తి ద్వారా రు. 200)

| | |
|---|---|
| శ్రీ పి. విలియం | 25_00 |
| శ్రీ యం. మార్కండేయులు | 15_00 |
| శ్రీ వి.వి.వి.యస్. జనార్దనాచార్యులు | 10_00 |
| శ్రీ సి. హెచ్. అర్జునరావు | 10_00 |
| శ్రీ పి. స్వామి | 10_00 |
| శ్రీ ఎం. నారాయణమూర్తి | 10_00 |
| శ్రీ ఎ. రామమోహనరావు | 10_00 |
| శ్రీ కె. ద్రోణాచార్యులు | 10_00 |
| శ్రీ సి. హెచ్. పల్లయ్య | 10_00 |
| శ్రీ ఎన్. వీరన్న | 10_00 |
| శ్రీ ఎన్. వెంకటరెడ్డి | 10_00 |
| శ్రీ ఐ. ప్రకాశం | 10_00 |
| శ్రీ కె. రామకృష్ణ | 10_00 |
| శ్రీ డి. ఎస్. పంతులు | 5_00 |
| శ్రీ ఎం. కృష్ణమూర్తి | 5_00 |
| శ్రీమతి సి. హెచ్. సుగుణమ్మ | 10_00 |
| శ్రీమతి బి. మేరీగ్రేస్ | 10_00 |
| శ్రీమతి కె. సుందరమ్మ | 5_00 |
| శ్రీమతి కె, అచ్యుతమ్మ | 5_00 |
| శ్రీమతి బి. ప్రభావతమ్మ | 5_00 |
| శ్రీమతి బి. సత్యవతి | 5_00 |

## ప్రకాశం జిల్లా

| | |
|---|---|
| బి. వెంకటేశ్వర్లు, చి. సౌ. వెంకట సుశీల వివాహ సందర్భాన (శ్రీ ఎన్. సీతారామయ్యగారి ద్వారా) | 58_00 |
| మొత్తం | రు. 29,332_25 |



# గ్రంథ సమీక్ష

## కౌటిల్యుని అర్థశాస్త్రం పూర్వాపరాలు

రచన: సి. వి. వెల: 4_50

రాజ్యమూ, దానికి చెందిన వివిధ అంగాల్ని గూర్చి ప్రాచీన భారతీయులకున్న దృక్పధాన్నీ, దాని స్వరూప స్వభావాల్నీ, దాని క్రమపరిణామాన్నీ ఈ గ్రంథంలో రచయిత అత్యంత ప్రతిభావంతంగా వివరించారు.

ప్రాచీన కాలంలో ఎన్నిరకాల రాజ్యాలు ఉనికిలో వున్నవో అందుకు ఏ నిర్దిష్ట సాంఘిక, ఆర్థిక రాజకీయ పరిస్థితులు దోహదం చేశాయో అవి సంగ్రహంగా ఈ గ్రంథంలో పరిశీలింపబడినాయి.

శాస్త్రీయ దృక్పథంలో రచింపబడిన యీ గ్రంథం ప్రతి లైబ్రరీలోనూ, విద్యాలయంలోనూ ఉండదగింది.

అర్థశాస్త్రాభిరుచి, జిజ్ఞాస గలవారందరి చేతుల్లోను ఒక ప్రామాణిక గ్రంథంగా వుండదగినస్థాయి ఈ గ్రంథానికి వుంది.

వలయువారు

**ప్రజాశక్తి బుక్ హౌస్,**

ఏలూరురోడ్, విజయవాడ-2.

## కవులు గేయాలు!

# ఓ కవీ....గుర్తించు!

శ్రీ కె.వి. నరసింహారెడ్డి, డోర్నకల్

ఏమిటీ!
పంతులు మీద పద్యాలు రాయటం?
బడిపంతులు మీదే!!
కాని ఏమని వ్రాయాలి?
అతడు దేవుడూ కాదు
అప్సరస స్త్రీ అయినా కాదు
అందమైన పువ్వూకాదు
ఆడపిల్ల నవ్వూ కాదు
మల్లె మొగ్గాకాదు, కన్నె
పిల్ల బుగ్గా కాదు
అందమైన నగమూ కాదు
నీలి నీలి నభమూ కాదు
అతనికి కీర్తా, ప్రతిష్ఠా!!
అసలతను కవితావస్తువే కాదు
ఏమయినా మంత్రా?
తత్త్వవేత్తా? శాస్త్రవేత్తా?
డాక్టరా? సినీ యాక్టరా?
జిల్లాకలెక్టరా? కనీసం
బిల్లు కలెక్టరా?
ఎలా వ్రాయాలి అతన్నిగురించి?
ఏమని వ్రాయాలి అతన్ని సవరించి?
పంతులిమీద పద్యం వ్రాయటం ఎలా?
ఎలా....ఎలా....ఎలా???"

* * * *

"అయ్యా! కవిగారూ!
అలా అనకండి!
మసిబూసిన మాణిక్యాన్ని
మట్టికింద జమకట్టకండి!
అతడొక సూర్యుడు
కోటిప్రభలతో వెలుగుతూ
అజ్ఞానాంధకారాన్ని పటాపంచలు చేస్తాడు
అతడు వెలిగే కొవ్వొత్తి
తాను కరుగుతూ
ఇతరులకు వెలుతురిస్తాడు
నీవన్న రాజకీయ నాయకులూ....
డాక్టర్లూ....సినీయాక్టర్లూ....
జిల్లా కలెక్టర్లూ
వీళ్ళంతా ఒకనాడు గురువులకు శిష్యులే
అతనికింద మసలినవాళ్ళే!
కాస్త మనసు కళ్ళజోడు తుడవండి
అందమైన గీతమొకటి వ్రాయండి!"

* * *

"నువ్వన్నదీ నిజమే!
కానీ ఏమని వ్రాయాలి?
అయ్యో! ఏమీ తోచదే!
అరపెట్టె సిగరెట్లు అయిపోయాయి
ఆరు కప్పుల టీ ఖాళీఅయింది
ఎంత ప్రసవవేదనపడినా
ఎంత బాగా ఊహిద్దామన్నా
ప్చ్.... ఏం లాభం?
అతని జాలిగొల్పే ముఖం
అప్పులూ....ఆకలిదప్పులూ
చిరిగిన చొక్కాలూ
అరిగిన చెప్పులూతప్ప
ఆకర్షణీయంగా తోచదేం?
ఇదిగోనయ్యా బాబూ!
మొహమాటం దేనికి?
నే నసలు బడిపంతులుమీద పద్యం వ్రాయను!"

* * *

'అవునవును ఎందుకు వ్రాస్తావు?
నీ స్వగతం నేనూ విన్నానులే!
నీ గురించీ....ఈ దోపిడీ సమాజం గురించి
అందులో కొట్టుమిట్టాడే పురుగుల్ని గురించి
నేను బాగా ఎరుగుదునులే!
మీరంతా ఒక మూస!
చిరిగిన చొక్కాలనేగాని
అరిగిన చెప్పులనేగాని
అంతరంగంలో ఆవేదనను చూడలేరు.
జాలిగొల్పే చూపులేగాని
ఆ చూపుల్లోని లోతుల్ని చూడలేరు
వాళ్ళనీదశకు తెచ్చిందెవరు?
చాలీచాలని జీతాలిచ్చి
తలకుమించిన భారాన్ని పెంచి
మాటిమాటికీ సిలబసులు మార్చి
పనికిమాలిన చెత్త పాఠ్యగ్రంథాలుగా కూర్చి
జాతిని, భావి పౌరుల్ని
నిర్వీర్యులుగా, చదువుకొన్న మూర్ఖులుగా చేస్తూ
దానికి బడిపంతుల్ని మరమిషన్‌గా వాడుతూ
అప్పుడప్పుడూ తృషార్తునికి పుడిసెడు నీరులా
వేతనాలు సవరించి, పెంచి
ఉపాధ్యాయుని ఆత్మతృప్తికై
అందంగా "దేశానికి మూల స్తంభాలు"
అంటూ ఆప్యాయత కురిపించి
పెదేలమీద నవ్వుతో పొగిడి

చితగ్గొడుతున్న యీ దోపిడీ వ్యవస్థను చూడవేం?
అదికాదూ వాళ్ళ యీ అవస్థకు కారణం ?
ఒకే పాలనా యంత్రాంగంలో, పలురకాల రూల్సు
అవన్నీ విభజించి పాలించే పాల్సు
ప్రభుత్వం—పంచాయితీరాజ్—ఎయిడెడ్
ఈ అగడ్తల మధ్య తొక్కి వేయటం లేమా పంతుల్ని ?
ఈ సుడిగుండాల గండాలకు చిక్కి ప్రుక్కటంలేదూ టీచరు?
అదంతా కవితావస్తువు కాదూ ?
బుర్రని కాస్త మరమ్మత్తుచేసి
చిర్రుబుర్రు కాస్త తగ్గించి
వాళ్ళ నిజజీవితాల్ని గుర్తించు!
చైతన్య జ్వాలల్ని హత్తించు!

## కృతఘ్నత

—శ్రీ అడిగోపుల వెంకటరత్నం

పింఛను కోసం అధికారుల్ని
పదే పదే ప్రార్థిస్తూ
పడిగాపులు కాస్తున్నాడే ఆ పంతులు
—వాళ్ళందరికీ అతడేగా వీధి బడి పంతులు!
ఆరు నెలలు జీతాల్లేవని అర్థిస్తే
మాట్లాడకుండా కారెక్కేడే మంత్రి!
—అతనికి ఇతడేగా హైస్కూలు టీచరు!
డబ్బివ్వందే మందివ్వనన్నాడే డాక్టరు!
—అతనికి వారాలు గడిపింది ఈ పంతులేగా!
ఉద్యమానికి ముందున్న లెక్చరర్‌ను
లాఠీతో మోదేడే యస్.పి!
—అతణ్ణి చదువు దారిలో పెట్టింది యీ అధ్యాపకుడేగా!
మరెక్కడుంది కృతజ్ఞత ?
ఆచరణలో అంతా కృతఘ్నత!

## విజయ గీతి

శ్రీ డి. సుబ్బారావు

అమరజీవి చెన్నుపాటి
ఆశయముల పంటగా;
అధ్యాపక లోకమునకు
వెలుగు ప్రసాదించగా;
ఆంధ్ర తెలంగాణమనెడు
అవధులు తొలగించగా;
అవతరించె ఐక్య ఉపా
ధ్యాయ సంఘ మీ భువిన్
చేయి చేయి కలిపి మమ్ము
చేర్చెనొక్క బాటలో;
స్వార్థపరుల నెదిరించెడి
శక్తి నొసగె మాకిలన్;
జయము జయము ఐక్య ఉపా
ధ్యాయ సంఘ జననీ!
జయసమైక్య కృషికారిణి
జయ జయ మహదాయినీ!!

సీరియల్

# అభినవ నీతిచంద్రిక

## (బ్రెయిన్ వాష్)

— మైనేని వెంకటరత్నం

మీసాల వీర్రాజు కొలువు చాలించిన తర్వాత విష్ణుశర్మకు మళ్ళీ బ్రతుకుతెరువు ఎదురయింది.

"ఏం చేయాలి ?
ఎలా బ్రతకాలి ?
జీవితాన్ని ఎలా సార్థకం చేసుకోవాలి ?"
—చివరికో నిశ్చయానికివచ్చి "చైతన్యసదన్" స్థాపించాడు....

విద్య .... వైద్యం .... సాంఘిక సేవ లక్ష్యాలుగా ఎంచుకొన్నాడు. జనంతో నిత్యసంబంధాలు పెట్టుకొన్నాడు.

పగలంతా బాలబాలికలకు చదువు
చుట్టుపట్ల ఇళ్ళల్లో వైద్యం
సాయంత్రం ప్రసంగాలు....చర్చలు
రాత్రి వయోజన విద్య
—అదీ అతని కార్యక్రమం.

* * *

'సుఖపడాలంటే చేతినిండా డబ్బయినా ఉండాలి .... ఏమీ లేనివాళ్ళమైనా కావాలి!'—అర్నెల్లనుండి జీతాలందక .... జీవితం గడవక సతమతమవుతున్న శాస్త్రి అన్నాడు—నిట్టూరుస్తూ.

'కూలీనాలీ జనంపనే బాగుంది.—ఉంటే తింటారు — లేకపోతే పస్తుంటారు.!'—దానికి తాళంవేశాడు చౌదరి.

—వాళ్ళ ఆలోచనా ధోరణికి నవ్వొచ్చింది విష్ణుశర్మకు.
'కూలీనాలీ జనంపనే బాగుందట!
ఏమిటో వీళ్ళవెఱ్ఱి!
తాను కూలీ పేటలోనే ఉంటున్నాడు
వాళ్ళ దీనస్థితి కళ్ళారా చూస్తున్నాడు
ఒక్కళ్ళకీ మొలనిండా గుడ్డ ఉండదు.
జానెడు కొంప—అందులో బండెడు జనం.
చుట్టూ మురికి—దుర్వాసన.
పనులులేక—కటిక పస్తుల్తో కాలం గడుపుతున్నారు.
వాళ్ళ పనట—బాగుందట!
—ఇద్దరికీ జ్ఞానోపదేశం చేయాలనుకున్నాడు విష్ణుశర్మ.
వాళ్ళ భ్రమలు వదలగొట్టాలనుకున్నాడు.
"శాస్త్రీ! నీకు రోజుకు జీతమెంత ?"
"పదిహేను!"
"మరి రోజంతా రెక్కలు ముక్కలు చేసుకొనే కూలీకో?"
"రెండో—మూడో!"

"రోజుకు పదిహేను వస్తేనే నీకు చాలటంలేదే — మరి అతనికెలా సరిపోతుంది ?"

"మొగుడూ పెళ్ళాం .... పిల్లా జెల్లా అంతా చెస్తారుగా.... ఎందుకు చాలవ్ ?" ఆ మాట అందుకొని అన్నాడు చౌదరి.

"అందరూ తెచ్చినా ఆ కుటుంబానికిచాలదు. ఎండలోవానలో, రెక్కలు ముక్కలు చేసుకోవటంవలన వాళ్ళకు ఆకలి ఎక్కువ. తెచ్చింది చాలక గంజినీళ్ళకోసం అలమటిస్తుంటారు. అదీగాక ఎద్దడిలోతప్ప ఏడాది పొడుగునా వాళ్ళకు పనిదొరకదు. పని వెతుక్కొంటూ తట్టాబుట్టా నెత్తినేసుకొని వలసపోతుంటారు. అయినా పొట్టగడవదు. మనకు ఇళ్ళు వాకిళ్ళయినా వున్నయ్. ఎప్పుడో ఒకప్పుడు జీతాలువస్తాయని ఆశయినావుంది. కానివాళ్ళకు ఎప్పుడూ పొట్టతిప్పలే....నిత్యదరిద్రమే .... ఆకలి కేకలే ! గాలిబ్రతుకే .... ఇదీ వాళ్ళ దీనస్థితి !" విశదపరచి చెప్పేడు విష్ణుశర్మ.

"నిజమే పాపం !" తమ యింట్లో పనిజేసే ఏనాదిపిల్లా .... దాని ఆకలి మొగమూ గుర్తుకువచ్చి సానుభూతి చూపేడు శాస్త్రి.

దానికి చద్దన్నంపెట్టి కాస్త ఆవకాయ ముక్క వేస్తేచాలు.... అదే పరమాన్నంగా అవురావురుమని తింటుంది.

బండెడు చాకిరీ చేస్తూ బక్కచిక్కి ఉంటుంది.

నిండా పదేళ్ళు ఉండవు—ఆ వయసుతో బళ్ళోకి వెళ్ళి నిశ్చింతగా చదువుకోవాల్సిన పిల్ల.

తమకు జీతాలు అందకపోయినా తలతాకట్టుపెట్టి ఎలాగోలా పిల్లల్ని బళ్ళోకి పంపగల్గుతున్నారు.

తిండీ....బట్టా ఇవ్వగల్గుతున్నారు.

వాళ్ళ భవిష్యత్తుకు చేతనైన తంటాలన్నీ పడగల్గుతున్నారు.

కాని ఆ పిల్లకేదీ భవిష్యత్తు....ఉత్త గొడ్డు చాకిరీ తప్ప ! —నిట్టూర్చాడు శాస్త్రి .... అదో తృప్తి మనసును ఆవహించి. చౌదరికి వెనక రెండెకరాల కొండ్రఉంది. అందుకని అతని బింకం ఇంకా సడల్లేదు.

"ఏంకూలీలు....ఏం చాకిరీ ! వెనక చీకటితో లేస్తే పొద్దుగూకే దాకా పనిచేసే వాళ్ళు. ఇప్పుడు ఏ పన్నెండుకో వచ్చేది....పొద్దు ఏట వాలగానే చెక్క వంగిందని ఇంటికి పోయేదీ....మాట్లాడితే సమ్మెలూ....హక్కులూ ! వాళ్ళ పొట్ట కాలుతుంటే తప్ప పని చేయరు !" భూస్వామి మనస్తత్వం—అహం పొడుచుకు వచ్చి వ్యాఖ్యానించాడు చౌదరి.

మండింది అతని మాటలకు విష్ణుశర్మకు.

"సరే ...కూలీలు చాకిరీ చేయటంలేదు. మరి నీసంగతేమిటి ? నీడపట్టున కుర్చీలు దిగదొక్కటంతప్ప చదువూ సంధ్యాలేవని ఎన్ని విసుర్లు రావటంలేదు. దాన్ని నీవు సహిస్తున్నావా ? సహించవు ! పైగా మిన్నంటే ధరల్లో జీవనవ్యయం పెరిగిందని....బ్రతుకు గడవటం కష్టమవుతున్నదని గోలపెడుతున్నావు. నీకు జరిగే అన్యాయాన్ని ఎదిరిస్తున్నావు. నీ హక్కులకోసం సమ్మెకుకూడా దిగుతున్నావు. మరి సామాన్యమైన ఆ హక్కే యీ నిరుపేదలకు కూడా ఉంటుందని ఎందుకు ఆలోచించవు ?"

—ఎదురుప్రశ్న వేశాడు విష్ణుశర్మ.

"వాళ్ళసంగతి వేరు.... మన సంగతి వేరు !" దాటవేస్తూ చప్పబడ్డాడు చౌదరి తనదాకా వచ్చేసరికి.

విష్ణుశర్మ అంతటితో వూరుకోలేదు. అతనికిపట్టిన చయ్యాన్ని వదలగొట్టా లనుకొన్నాడు.

"మిష్టర్ చౌదరీ! మీ తాతల కాలంలో మీ పొలమెంత?"

"పాతిక !"

"మీ నాన్నకో ?"

"పది !"

"నీకో....?"

"రెండు !"

"అనంతా ఏమయింది ?"

"అప్పులకూ సప్పులకూ....పెళ్ళిళ్ళకూ పేరంటాలకూ .... ఊడ్చుకుపోయింది.

"నీ బిడ్డలకు ఎంత పంచుతావు ?"

"పంచటమా....నేనేం పంచుతాను నా బొంద! దానికి సరిపడా అప్పు పేరుకొనే ఉంది !"

"అంటే ....నీ తర్వాత నీ బిడ్డలకి భూమేమీ ఉండదు.... అంతేనా ?"

"ఔను !"

'సరే....మీ పొలమంతా ఎవరిదగ్గరికి చేరింది ?'

'షావుకారు చలమయ్య దగ్గరికి !'

'నీ చిన్నతనంలో ఆయన పొలమెంత ?'

'ఏభై ఎకరాలు :'

'ఇప్పుడో ?'

'రెండొందలు !'

'ఎందుకని ?'

'డబ్బుంది....కొనుక్కున్నాడు ;'

'ఆ డబ్బెక్కడిది?'

'ఊళ్ళో మిల్లు వుంది....వడ్డీ వ్యాపారముంది....పట్టణంలో ఎరువుల కొట్టుంది.... అపైన కంట్రాక్టుల ఆర్జన ఉంది....ఎందుకు కొనడు....పాపపుసొమ్ముపోగవుతుంటే ఎన్నెకరాలయినాకొంటాడు!'

'మరి సీలింగు వచ్చిందిగా....ఏంచేశాడు?'

'అన్ని జాగ్రత్తలూ ముందేపడ్డాడు. కరిమింగిన వెలగపండు చేశాడు. ఆఖరికి పెళ్ళానికి విడాకులు కూడా ఇచ్చేశాడు. ఆస్తి నిలబెట్టుకోవడం కోసం నానా గడ్డీ కరిచాడు. ఒక్క సెంటు పోలేదు అతనికి !'

"పోనీ—ఆయన శ్రమిస్తున్నాడా ?"

"శ్రమా ? పొలంగట్టుకూడా తెలవదు—పొలమంతా కౌలుకిచ్చేశాడు—వాళ్ళే తెచ్చిపోస్తుంటారు గాదెలనిండా !"

"అంటే—శ్రమ చేసేది ఒకళ్ళు—ఫలితం అనుభవించేది మరొకళ్ళూ — అంతేనా?"

"ఊఁ"

"ఆ సత్యం తెలిస్తే చాలు—కొన్నాళ్ళకైనా అసలు కీలకం నీ కర్థమౌతుంది. మన బ్రతుకు ఎక్కడ పీటముడి పడి ఉందో తెలుస్తుంది. నీచాకిరి నాచాకిరీ—క్రమంగా షావుకారు చలమయ్యలకుపయోగించే వ్యవస్థ ఇది. అది గ్రహించాలి మనం !"

"ఏమిటో మీ గొడవ—అర్థం గావటంలేదు !" విసుక్కున్నాడు చౌదరి.

"ఇదంతా మాయాజాలమోయ్—పద్మవ్యూహం ! అభిమన్యుడిలా అందులో చిక్కుకోవటంగాదు—అవతలపడే ఉపాయం కూడా తెలుసుకోవాలి మనం !" కర్తవ్యాన్ని నిర్దేశిస్తూ అన్నాడు విష్ణుశర్మ.

వాళ్ళటుపోగానే తనలో అనుకొన్నాడు.

"కాస్త ఆస్తి ఉండేసరికి అహం అడ్డొస్తున్నది వీళ్ళకి.



# నియమ నిబంధనలు

# క్రమశిక్షణా చర్యలు

— శ్రీ బి. నరసింహారావు

(ఫిబ్రవరి సంచిక తరువాయి)

సాధారణంగా విచారణాధికారి ఉద్యోగికి ఛార్జిషీట్ ఇస్తాడు. ఒక్కొక్కసారి పై అధికారిముందు ఉద్యోగికి ఛార్జిషీట్ ఇచ్చి, అందులోని నేరారోపణలను విచారింపవలసిందిగా విచారణాధికారిని ఆదేశించవచ్చు.

4. ఉద్యోగి వ్రాతపూర్వక వాఙ్మూల సమర్పణ : వ్రాతపూర్వక వాఙ్మూలం తయారు చేసేందుకు తగిన కాలాన్ని విచారణాధికారి ఉద్యోగికి ఇవ్వాలి. సాధారణంగా యీ కాలం మూడు నుండి అయిదు వారాలుంటుంది. తన నిర్దోషిత్వాన్ని నిరూపించేందుకు, తగిన సాక్ష్యాన్ని సేకరించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలూ ఉద్యోగికి విచారణాధికారి ఇవ్వాలి.

5. మౌఖిక విచారణ:- ఉద్యోగి కోరినట్లయితే విచారణాధికారి మౌఖిక విచారణ జరపాలి. ఉద్యోగిపై చేయబడిన నేరారోపణను నిరూపించే సాక్షులతోపాటు, ఉద్యోగి నిర్దోషిత్వాన్ని నిరూపించే సాక్షుల్నికూడా విచారణాధికారి మౌఖిక విచారణలో పరీక్షించాలి. వ్యతిరేక సాక్షుల్ని క్రాస్‌పరీక్షచేసే అవకాశం ఉద్యోగికి ఈయాలి.

6. ఉద్యోగిచే రెండవ వ్రాతపూర్వక వాఙ్మూల సమర్పణ:- విచారణ పూర్తిఅయిన తర్వాత ఉద్యోగి రెండవ వ్రాతపూర్వక వాఙ్మూలం సమర్పించవచ్చు. దీనికితోడు మౌఖికంగా విచారణాధికారికి తననిర్దోషిత్వాన్ని వివరింపవచ్చు.

7. విచారణాధికారి నిర్ణయ సమర్పణ : విచారణపూర్తియైన తర్వాత విచారణాధికారి ఉద్యోగిపై చేయబడ్డ నేరారోపణలపై తాను తీసుకొన్న నిర్ణయాలను తెలియజేస్తూ నియామకాధికారికి లేక శిక్షవిధించే అధికారికి నివేదిక సమర్పించాలి. అందులో ఉద్యోగికీయవలసిన శిక్షనుగూడ విచారణాధికారి సూచించాలి.

8. ఉద్యోగికి రెండవ అవకాశకల్పన : విచారణా నివేదిక (ఎన్‌క్వైరీ రిపోర్టు) అందిన తర్వాత నియామకాధికారి దానిని పరిశీలించాలి. నివేదికలో సూచించబడ్డ శిక్షకు అంగీకరించిన పక్షంలో నియామకాధికారి ఉద్యోగికి తన తరఫున ఏమైన నివేదించేందుకు ఇంకో అవకాశం ఇవ్వాలి,

విచారణా నివేదిక (ఎన్‌క్వైరీ రిపోర్టు) ప్రతిని పంపుతూ నియామకాధికారి ఉద్యోగిని అతనికి విధించదలచిన శిక్షను ఎందుకు విధించరాదో తెలియజేస్తూ తగుకారణాన్ని చూపించవలసిందిగా కోరాలి. దీనికి సమాధానం పంపేందుకు ఉద్యోగికి వారానికి తగ్గకుండానూ నెలకు మించకుండాను కాలం ఈయబడుతుంది.

9. శిక్ష విధింపు : ఉద్యోగి సమర్పించిన రెండవ వాఙ్మూలాన్ని పరిశీలించిన తర్వాత నియామకాధికారి ఉద్యోగికి శిక్షవిధిస్తూ తుది ఉత్తర్వు లివ్వాలి.

అవసరమైన పత్రాల పరిశీలనకు ఉద్యోగికి అవకాశం : తనకు అవసమరమనుకున్న అన్ని పత్రాలను, రికార్డులను పరిశీలించే అవకాశం విచారణాధికారి ఉద్యోగికి కల్పించాలి. బాధ్యతగల ఒక అధికారి సమక్షంలో ఈ పత్రాలను, రికార్డులను పరిశీలించే అవకాశం ఉద్యోగికి కల్పిస్తారు.

## విచారణలేకుండా శిక్ష విధింపు

పైన వివరించిన విధానాన్ని అనుసరించవలసిన అవసరం లేని సందర్భాలు మూడు ప్రభుత్వ ఉత్తర్వులలో ఈయబడ్డాయి. అంటే ఈ సందర్భాలలో ఏ రకమైన విచారణా లేకుండా ఉద్యోగికి సరాసరి శిక్ష విధించవచ్చు.

1. చేయబడిన నేరారోపణపై ఉద్యోగికి కోర్టులో శిక్ష పడినప్పుడు

1. శిక్ష విధించే అధికారి తగుకారణాలు చూపిస్తూ ఈపద్ధతి అనుసరించటం ఆచరణ సాధ్యంకాదని నిర్ణయించినప్పుడు

3. రాష్ట్ర గవర్నరు రాష్ట్రభద్రత దృష్ట్యా ఈ పద్ధతి అనుసరింప వలసిన అవసరంలేదని అనుకున్నప్పుడు

—ఉద్యోగిని ఏ విచారణ లేకుండా శిక్షింపవచ్చు.

(ఇందులో మొదటిది నిరాక్షేపణీయం. రెండవది సహజ న్యాయానికి విరుద్ధం. మూడవది అత్యంత నిరంకుశం.)

తెలంగాణా ఆందోళన కాలంలో తెలంగాణా యన్. జి. ఓ. సంఘ అధ్యక్షుడు శ్రీ కె.ఆర్. అమోస్‌ను, ఆంధ్ర ఆందోళన కాలంలో ఆంధ్రప్రదేశ్ యన్.జి.ఓ సంఘ అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావును యీ మూడవ మినహాయింపు క్రింద ప్రభుత్వం ఏ విచారణ లేకుండా బర్తరఫ్ చేసింది. (తర్వాత ప్రభుత్వం వారికి ఉద్యోగాలిచ్చిందనుకోండి) అత్యవసర పరిస్థితికాలంలో దీని క్రిందే చాలమంది బర్తరఫ్ చేయబడ్డారు. అధికారంలో ఉన్నవారికి అయిష్టుడైన ఉద్యోగిని నిరంకుశంగా, నిర్హేతుకంగా ఉద్యోగం నుండి తీసి

---

పోరాటాలతోతప్ప యీ మధ్యతరగతి మనస్తత్వం పోదు.
అందని అందలాలకోసం ఆరాటపడటం....తమకంటె క్రింది వాళ్ళని ఈసడించటం!
కష్టజీవులకీ వీళ్ళకీ తేడా ఏముంది నిజానికి.
తెల్లచొక్కాలేగా అడ్డం!
అందరినీ వేధిస్తున్న సమస్య ఒక్కటే!
ఆకలి!
అదే కలుపుతుంది చివరికి వీళ్ళని.
దానికోసం తీవ్రప్రయత్నం చేయాలి!" — ఓ దృఢనిశ్చయానికివచ్చి....దానికి ప్లాన్ ఆలోచిస్తూ....అలానే గాఢ నిద్రలో పడ్డాడు విష్ణుశర్మ.

వేసే అవకాశం యీ నిబంధన కల్గిస్తున్నది. కాన యీ నిబంధన రద్దుకు అన్ని ఉద్యోగసంఘాలూ, ప్రజాస్వామిక శక్తులూ తీవ్ర కృషి చేయాలి.

## చిన్న శిక్షల విధింపు విధానం

చిన్న శిక్షల విధింపుకు యీ సుదీర్ఘ విధానం అనుసరించాల్సిన అవసరం లేదు.

విధించదలచిన శిక్షను ఉట్టంకిస్తూ ముందుగానే ఉద్యోగికి, చార్జిషీట్, షోకాజ్ నోటీస్ మొదలైనవి ఇయ్యవచ్చు. ఉద్యోగి సమర్పించిన వివరణ (ఎక్స్ప్లనేషన్), సమాధానం పరిశీలించిన తర్వాత అధికారి ఉద్యోగికి శిక్ష విధించవచ్చు.

చిన్న శిక్ష ఐనప్పటికి ఈ క్రింది చర్యలు తీసుకోకుండ విధించే వీలులేదు.

1. ఉద్యోగిపై చర్య తీసికోదలచినట్లు, ఆ చర్య తీసికోదలచినందుకు కారణాలూ, నేరారోపణలతో సహా ఉద్యోగికి వ్రాత పూర్వకంగా తెలియజేయాలి.

2. తనపైవచ్చిన నేరారోపణలకు వ్యతిరేకంగా, తన నిర్దోషిత్వాన్ని నిరూపిస్తూ వ్రాతపూర్వక విజ్ఞప్తిని సమర్పించేందుకు ఉద్యోగికి అవకాశం ఇవ్వాలి.

## అప్పీల్

తనకు ఈయబడ్డశిక్షపై అప్పీల్ చేసికొనేఅవకాశం ఉద్యోగికి ఉన్నది. ఉద్యోగి తన అప్పీల్ను శిక్షవిధించిన అధికారి పైఅధికారికి సమర్పించాలి. అప్పీల్ను తను పనిచేసే అధికారిద్వారా పంపించాలి. అప్పీలు అగౌరవకరమైన లేదా అనుచితమైనభాషలో ఉండకూడదు.

తనకు శిక్ష విధిస్తూ ఇచ్చిన ఉత్తరువు అందిన మూడు నెలలలోగా ఉద్యోగి తన అప్పీలును సమర్పించాలి. అప్పీలును ఆలస్యంగా సమర్పించినపుడు ఆలస్యానికి సరైన, సంతృప్తికరమైన కారణాలను ఉద్యోగి చూపించాలి. లేకపోతే అప్పీలు అనుమతించబడదు.

అప్పీలు అందిన తర్వాత పై అధికారి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకొంటాడు.

పై అధికారి అప్పీలును తిరస్కరించవచ్చు. అప్పీలును పూర్తిగా ఆమోదించి శిక్ష రద్దుచేయవచ్చు. అప్పీలును కొంత ఆమోదించి శిక్షను తగ్గింపవచ్చు. కాని సాధారణంగా అప్పీలులో శిక్షను పెంచడం జరగదు. పై అధికారి శిక్షను పెంచదలచినప్పుడు పెంచదలచిన శిక్షను ఉద్యోగికి తెలియజేయాలి. ఆశిక్షకు వ్యతిరేకంగా తనవాదన తెలియజేసే అవకాశం ఉద్యోగికి ఇవ్వాలి.

## శిక్షలు విధించే అధికారులు

నియామకాధికారి (అప్పాయింటింగ్ అథారిటీ) కాని, అంతకన్నా పైఅధికారికాని మాత్రమే పెద్దశిక్ష విధించవచ్చు. చిన్న శిక్ష సాధారణంగా ఉద్యోగి పనిచేస్తున్న కార్యాలయాధిపతి (హెడ్ ఆఫ్ ది ఆఫీస్) లేక ఉద్యోగి ఏ అధికారిక్రింద పనిచేస్తున్నాడో ఆ అధికారి విధించవచ్చు.

## ప్రైవేటు విద్యాసంస్థలు క్రమశిక్షణా చర్యలు

ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులపై క్రమశిక్షణా చర్యలు ఆంధ్రప్రదేశ్ విద్యానియమాలు (ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ రూల్స్)లోని 339, 340, 341 నియమాలలో వివరించబడ్డాయి.

కాని ఇవి పైనియమాలంత వివరంగాను, విస్తృతంగాను లేవు.

దీనిప్రకారం ఉపాధ్యాయులకు ఈక్రింది శిక్షలు విధించబడవచ్చు.

1. ఉపాధ్యాయుడుగాకాని, ప్రధానోపాధ్యాయుడుగాకాని పనిచేయడానికి శాశ్వతంగాకాని, కొంతకాలంపాటుకాని, అనర్హుడుగా ప్రకటించడం.

2. ఉపాధ్యాయ ధృవపత్రము(టీచర్స్ సర్టిఫికెట్)ను కొంత కాలంపాటు తాత్కాలికంగా రద్దు చేయడం.

3. ఉపాధ్యాయ ధృవ పత్రము (టీచర్స్ సర్టిఫికెట్) ను పూర్తిగా రద్దు చేయటం.

ఇందులో ఒకటి, మూడు శిక్షలను రాష్ట్ర పాఠశాలా విద్యాధికారి (డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్), రెండవ శిక్షను జిల్లా విద్యా శాఖాధికారి విధించవచ్చును.

ఒకటి, మూడు శిక్షలపై అప్పీలును ప్రభుత్వానికి, రెండవ శిక్షపై అప్పీలును రాష్ట్ర పాఠశాలా విద్యాధికారి (డి. యస్. ఇ.) కి సమర్పించాలి. శిక్ష విధింపు ఉత్తరువు అందిన రెండు నెలల లోగా ఉపాధ్యాయుడు తన అప్పీలు సమర్పించాలి. ఆ కాలం తరువాత అప్పీలు చేసే వీలుండదు.

ఇతర శిక్షల విషయం ఇందులో ప్రస్తావించక పోవడం పెద్ద లోపం.

## యాజమాన్యము (మేనేజిమెంటు) నకు శిక్షలు

ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యము (మేనేజిమెంట్)లకు యీ క్రింది శిక్షలు విద్యానియమాలు 342, 343 ల ప్రకారం విధింపబడవచ్చు.

1. గ్రాంట్ ఉపసంహరణ, గుర్తింపు ఉపసంహరణ.

2. మేనేజర్ లేక కరస్పాండెంట్గా ఉన్న వ్యక్తి తొలగింపు. ఇది శాశ్వతంగా చేయవచ్చు లేదా కొంతకాలం వరకు చేయవచ్చు.

— ఈ రెండు శిక్షలు విధించే అధికారం రాష్ట్ర పాఠశాలల విద్యాధికారి (డి.యస్.ఇ) కి మాత్రమే ఉన్నది.

శిక్షలు విధించే విధానం దాదాపు జి.ఓ.యం.యస్. నెం.1376 తేదీ 28-11-63 లో వివరించినట్లుగానే ఉంటుంది.

---

## అందం

— శ్రీ సూదా వెంకటేశ్వరరావు,

చెట్టుకు పూవు అందము
పూవుకు వాసనందము
అవనికి మనుషులందము
మనిషికి మనసు అందము
మేనికి శ్రమయె అందము
శ్రమకు ఫలితమందము.




# విద్యా సంస్కరణలు - కొన్ని సూచనలు

— శ్రీ జి. రమణయ్య, యం. కాం.
రాజమండ్రి.

ప్రకృతిని మచ్చికచేసుకొని అవసరాలకు మలుచుకుంటున్న వాడు మానవుడు. భూమిలోనికి సొరంగాలు త్రవ్వి మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి సొగసులు దిద్దుతున్నాడు, ఆకాశంలోనికి వ్యోమనౌకనుపంపి అందని చంద్రుని అందుకునీ, అందలి రహస్యాలను ఛేదించినవాడూ అతడే. అనంతవిశ్వంలోని అద్భుతమైన సౌందర్య రసానుభూతికోసం పుట్టిన ఈమానవుడు నిజంగాధన్యుడు. అయితే "విత్తనములేనిదే పెత్తనము లే"దన్నట్లుగా ప్రకృతి ప్రగాఢ రహస్యాలను పటాపంచలుచేసే విజ్ఞానసాధనంతో మానవ కళ్యాణానికి నూతనద్వారాలను తెరుస్తున్న ఆధునిక శాస్త్రీయ దృక్పధానికి విద్య అంకురము; అవసరము.

కీటుకులేని బ్రతుకు క్లిష్టం అవుతుంది. లక్ష్యంలేని జీవితం శూన్యంగా మిగిలిపోతుంది. ఇందువలననే నేమో "విద్యలేనివాడు వింతపశువు" అన్న సామెత నాటినుండి నేటికి నిత్యం తెలుగునోట మార్మోగుతూనే ఉంది. మానవుని దిట్టగా మలచాలన్నా, స్రష్టగా రూపొందించాలన్నా, శిష్టగా స్ఫూర్తిపజేయాలన్నా విద్యయే వారధియని శతాబ్దాల అనుభవము సాక్ష్యం చెబుతుంది.

## విద్య లక్ష్యం

విద్య లక్ష్యం విజ్ఞానమని పూర్వకాల భావన. కాని నేటికాల మాన పరిస్థితుల దృష్ట్యా విద్య ఉద్దేశం ఉద్యోగం – జీవనోపాధి. ప్రస్తుతం ప్రాధమికోపాధ్యాయుడి నుండి ప్రొఫెసర్ వరకూ, అక్షరజ్ఞానం ఆర్జించిన మామూలు మనిషి నుండి మంత్రివర్యుల వరకూ విద్యను సంస్కరించాలని, అది విజ్ఞానానికి వెలుగుబాట నివ్వాలని, ఉద్యోగానికి ఊతకర్ర కావాలని, పొట్టకింత పెట్టేదిగా ఉండాలని, పచ్చటి జీవితానికి పట్టారాసిచ్చినట్లుగా ఆలంబనం అవ్వాలని ఏకోన్ముఖంగా పునరుద్ఘాటిస్తున్నారు. కాని ఎవరు, ఎక్కడ ఎప్పుడు ఎలా చేయాలన్నదే అసలు సమస్య.

## మన విద్యాలయాలు – తీరుతెన్నులు

ఇంటి తరువాత శిక్షణనిచ్చి విద్యార్థులను సుశిక్షితులైన పౌరులుగా తీర్చిదిద్దేవి విద్యాలయాలని, యివే ఆధునిక దేవాలయాలని విస్తృతంగా కీర్తింపబడుతున్నాయి. కాని ఒక్కసారి పరిశీలన చేస్తే విద్యాలయాల (కళాశాలల) నుండి వెలుపలికి వస్తున్న విద్యార్థులలో ఏ స్వల్పశాతమో తప్ప అందరి జీవితాలు వెలుగు మయం కావడంలేదు. మన విశ్వవిద్యాలయాలు పట్టాలిచ్చి పంపే వరకే పాటుపడుతున్నాయి. కాని ఆ తరువాత వారి దారి గోదారి. వారి జీవనం దుర్భరమైపోతున్నది. వారు పరాన్న జీవులుగావుంటూ పరితప్తహృదయులై జీవితంమీదవిరక్తితో బ్రతుకీడుస్తున్నారు ఇందువల్ల జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, తోటివారికి, సంఘానికి, చివరకు దేశానికికూడా వారు భారమైపోతున్నారు. ఇలా జరగకూడదు. ఆరోగ్యవంతమైన దేశానికిది నష్టదాయకం. ఇది రూపుమాసిపోవాలంటే విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యా సంస్థలు కొంత చొరవ తీసుకుని సంస్కరణలు చేయాలి.

## సంస్కరణలు ఎలా చేయాలి ? ఏం చేయాలి ?

మన విద్యాలయాలకు, పరిశ్రమలకు నిత్యం పొత్తు వుండాలి. ఉద్యోగుల ఎంపికలోను, శిక్షణలోను విద్యాలయాల సహాయం ఇంత వరకు ఏ కొద్ది మోతాదులోనో వుంది. అది చాలదు. జీవనోపాధి సంస్థలకు, పరిశ్రమలకు ఉద్యోగుల ఎంపిక నిమిత్తం ఈమధ్య చట్ట నిబంధనలు వచ్చినందున ఇప్పుడు పరిశ్రమలకు, విశ్వవిద్యాలయాలకు పూర్తిగా సంబంధాలు తెగిపోయినట్లయింది. ఇందువల్ల విద్యార్థులకు వారు బయటికి వచ్చిన తరువాత ఉద్యోగాలు కరువైపోతాయి. ఉద్యోగంలో చేయబోయేపని కొత్తదైపోయింది. ఇది విద్యావ్యవస్థకు ఆరోగ్యకరం కాదు. కావున విశ్వవిద్యాలయాలు ఈ దుస్థితిని తొలగించాలంటే స్వయంగా కొన్ని చిన్నతరహా పరిశ్రమలను స్థాపించాలి. ఇందుకు అనుకూలమైన పరిశ్రమలు ; బుక్ బైండింగ్. పెన్సిళ్ళు, అగ్గిపెట్టెల తయారీ, రెడీమేడ్ దుస్తులు, నేతపనులు, అచ్చుపనులు మొదలైనవి.

## ధనసహాయం

విశ్వవిద్యాలయాలు అధ్వర్యం వహించి తమ విద్యాలయాల లోను, తమ ఏలుబడిలోవున్న అనుబంధ కళాశాలలలోను ధన సహాయ మొనర్చి ఈ తరహా పరిశ్రమలను స్థాపించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్శిటీ గ్రాంట్ల సంఘం లేదా కేంద్ర ప్రభుత్వం ఇందుకు ధనసహాయ మందించవలసివుంటుంది. ధనవంతమైన అనుబంధ కళాశాలలు కొన్నిస్వయంగా ఈ తరహా పరిశ్రమలను స్థాపించుకోవచ్చును. ఇందుకు విశ్వవిద్యాలయాలు వీటికి అనుమతి మంజూరుచేస్తే సరిపోతుంది.

## విద్యావ్యవస్థలో నూతన శకము

చిన్నతరహా పరిశ్రమలను కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో స్థాపించినందువలన విద్యావ్యవస్థలో నూతనశకం ఆరంభమవుతుంది. విద్యార్థులలోను, అధ్యాపకులలోను చైతన్యం ఏర్పడి విద్యార్థులతో క్రమశిక్షణ అలవడుతుంది. ఇద్దరికీ చేతినిండా పని ఏర్పడగలదు. మనయువశక్తిని ఉత్పత్తివైపు, అభివృద్ధి పధానికి ఈ విధంగా సులభంగా మళ్లించవచ్చు. చాలాతక్కువ శ్రామిక ఖర్చుతో ఉత్పత్తిని ఎక్కువ చేయవచ్చును. చదువుకు నోచుకోని, చదువ శక్తిలేని ఎంతోమంది పేదవిద్యార్థులకు ఇందులో జీవనోపాధిని కలుగజేయవచ్చు. పేదవిద్యార్థులకు కొంతజీతంయిస్తూ ఆ జీతాన్ని కళాశాల చదువు ఖర్చులకు వినియోగపడేట్టుచేసి అటుచదువు, ఇటు జీవనోపాధి కలిగించవచ్చు.

వ్యాపార (కామర్సు) విద్యార్థులకు యిందువల్ల కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు చేకూరతాయి. వాళ్ళు సబ్జక్టులతో ఒకటైన వ్యాపార గణకశాస్త్రమును ఊహాజనితంగా గాక, ఈ పరిశ్రమలలోని లెక్కల ప్రత్యక్ష అనుభవము ద్వారా నేర్చుకోవచ్చును. ఇందువలన వాళ్ళు కళాశాల వదలినప్పటికినీ ఎక్కడైనా ఈ అనుభవాన్నిబట్టి తొందరగా ఉద్యోగం సంపాదించుకునే అవకాశముంది. ఇక కామర్సులోనే మరొక సబ్జక్టు అయిన వాణిజ్య శాస్త్రం కూడ ఏదో ఊహాలోకంలో వినడమేగాక ప్రత్యక్షంగా ఈ చిన్న పరిశ్రమల నిర్వహణలోనే తెలుసుకోవచ్చు. బయట ఏదైనా వ్యాపారాన్ని నిర్వహించాలన్నా యిది ఉపయోగపడుతుంది. ఇక కాస్టింగ్ సబ్జక్టుకు ఈ పరిశ్రమలు కొట్టొచ్చినట్లు కనిపించే ఉదాహరణలు. చిన్నతరహా పరిశ్రమల లెక్కలు, కాస్టింగ్ లెక్కలకు సరిగ్గా సరిపోతాయి. పైగా విద్యాసంస్థలు ఈ చిన్నతరహా పరిశ్రమల స్థాపనవలన విద్యా-పారిశ్రామిక సంస్థలుగా రూపొంది వ్యాపారము - విద్య రెండూ దంపతుల వలె కాపురం చేయగలవు. ఇది దేశ ప్రయోజనాలను యినుమడింప జేస్తుంది.

## సాంఘిక ప్రయోజనాలు

విద్యార్థులకు క్రమశిక్షణ, పేదవిద్యార్థులకు జీతనోపాధి, ప్రత్యక్ష విద్యాబోధన — వీటివలన విద్యార్థుల జీవితాలు సౌభాగ్యవంతమౌతాయి. వారు సత్పౌరులుగా తయారుకాగలరు.

కళాశాల పరిశ్రమలలో తయారైన వస్తువులు సహకార, చౌకదుకాణాల ద్వారా కళాశాలల్లోనే అమ్ముటవలన వినియోగదారులకు తక్కువధరకు వస్తువులు లభ్యమై ప్రజా జీవనవ్యయం తక్కువకాగలదు. ఇందువలన వ్యాపారరంగం ప్రజల చెప్పు చేతుల్లో ఉండగలదు.

## వి మ ర్శ

ఈ పరిశ్రమలను కళాశాల స్థాయిలోకాక, ఉన్నతపాఠశాల స్థాయిలోకూడ స్థాపించవచ్చు. కాని ఉన్నతపాఠశాల స్థాయిలో విద్యార్థి మనస్సు పరిపక్వత చెందదు. కాబట్టి చదువు - ప్రత్యక్ష శ్రమ - రెండూ చేయటం కష్టం. కనుక కళాశాలస్థాయిలో విద్యార్థులకే యిది సాధ్యం - సార్థకమవుతుంది కూడ.

## నవభారత నిర్మాణం

దేశసౌభాగ్యం భావిభారత పౌరులపై ఆధారపడిఉంది. నవభారత నిర్మాణం జరగాలంటే సుశిక్షితులైన విద్యార్థులవసరము ఇందుకు ఆరోగ్యకరమైన, ఉన్నత స్థాయికి చెందిన కళాశాలలు కావాలి. కళాశాలల్లో విద్య, ఉపాధి రెండూసమకూరాలి. ఇవి రెండూ సమకూరాలంటే కళాశాలల్లో చిన్నతరహా పరిశ్రమలు స్థాపింపబడాలి. అందుకోసము మనం చేయగలిగినంత చేయడానికి ప్రయత్నిద్దాం.

---

## శిక్ష

—కుసుమ

ప్యాస్ అయినాను డిగ్రీ పరీక్ష  
ఫలించలేదు మరి నా దీక్ష  
నాకెవరు పెట్టలేదు ఉద్యోగ భిక్ష  
నా కుటుంబానికి నేనే మరి రక్ష  
అందుకనే నడుపుతున్నాను రిక్షా  
చదువుకున్నందుకా నాకీశిక్ష ?

---

# మనము మన ఆరోగ్యము



## పిచ్చి కుక్క కాటు (RABIES)

— డా॥ యమ్. రామారావు,

(ప్రజావైద్యశాల, విజయవాడ-2)

ఈవ్యాధి "వైరస్" అనే క్రిములవల్ల వస్తుంది. ఈక్రిములు పిచ్చెక్కిన కుక్కలు, నక్కలు, తోడేళ్ళలో ఉంటాయి. పిచ్చికుక్క మనిషిని కరిచినపుడు ఈ క్రిములు మనుషుల్లో ప్రవేశించి వ్యాధిని కల్గిస్తాయి.

**లక్షణాలు:** క్రిములుసోకినతర్వాత రెండు లేక ఆరువారాల్లో ఈవ్యాధి వస్తుంది. కొన్ని సందర్భాలలో 12 నుండి 18నెలలలోపల రావచ్చు.గొంతునొప్పి,గొంతుబిగపట్టుటతోవ్యాధిప్రారంభమవుతుంది మొదట్లో ఆహారం మింగుతున్నపుడు నొప్పి వస్తుంది. క్రమంగా నీటినిగాని. ఇతర ద్రవపదార్థాల్నిగాని చూచినపుడు నొప్పివస్తుంటుంది. తర్వాత మెడ, ఊపిరి పీల్చుటకు సంబంధించిన కండరాలు బిగుసుకుపోతాయి. కండరాలు బిగుసుకుపోయిన ప్రతిసారి 15నుండి 30 నిమిషాలు నొప్పి విపరీతంగా వస్తుంది. మూడు నాల్గురోజులలో దవడలకు, ఊపిరిపీల్చుటకు సంబంధించిన కండరాలకు పక్షవాతం వస్తుంది. తర్వాత వారంరోజుల లోపల రోగి చనిపోతాడు.

**చికిత్స :** ఈ వ్యాధి వచ్చిన తర్వాత మనం చేసేదేమీ లేదు. కాన కాటుతినగానే మనం ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పిచ్చికుక్క కరిచినతర్వాత **ANTI RABIS SERAM**సూదిమందు ఇప్పించాలి. పిచ్చికుక్కలు కరిచినతర్వాత పదిరోజులకంటే ఎక్కువ బ్రతకవు. కాన కరిచిన కుక్క పదిరోజుల లోపల చనిపోతే అది పిచ్చికుక్క అని నిర్ధరించుకోవాలి.

---

## హరిజన ఉపాధ్యాయినిపై దౌర్జన్యం

ది. 27-2-78 తేదిని ఉదయం గం. 10-30 ని.లకు సామర్లకోట సమితి పి. వేమవరం సమితి పాఠశాల అసిస్టెంటు హరిజన ఉపాధ్యాయిని శ్రీమతి ఎ.యమ్. సుహృల్లతగార్ని ఆగ్రామ నివాసి కూరాకుల సూర్యనారాయణ తనకు, తన భార్యకు ఓట్లులేకుండా చేసిందని గతంలో నీవే ఓటర్ల లిస్టులు వ్రాశావని లిస్టులో పేర్లు లేకుండా పోవుటకు నీవేకారణంఅని పాఠశాల పనిచేయుచుండగా లోపలికివచ్చి దౌర్జన్యంగా కులం పేరుతో నానాదుర్భాషలాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఎదుట కాలిజోడుతీసి దౌడపై కొట్టినాడు. చెవి ఆభరణం దుద్దువిరిగి పోయింది.

దీనిపై వెంటనే చర్యతీసికొని ఉపాధ్యాయులకు రక్షణ ఇప్పించవలసినదిగా కోరుతూ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సమితి శాఖ కార్యదర్శి శ్రీవి. సూర్యారావు జిల్లాఅధికారులకు టెలిగ్రాం ద్వారా తెలియ జేశారు.

స్థాపితం : 1939 సం॥ ఫోన్లు : 73467, 77052

# లక్ష్మీ జనరల్ స్టోర్సు

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

నాణ్యము, మన్నిక, గ్యారంటీ రంగులుగల అన్నిరకముల వస్త్రములను మాత్రమే సరసమైన ధరలకు సప్లయి చేయుటలో ఆంధ్రదేశమునందు ప్రఖ్యాతి చెందిన ఏకైక సంస్థ.

గ్యారంటీ రంగులు నాణ్యమైన అసలు వెండి బంగారు జరీతో తయారు చేయబడిన డీలక్సు అండ్ స్పెషల్ క్వాలిటీ కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, ఆరణి పట్టుచీరలు, 100% టెరిలిన్, టెరికాటన్ దిగ్విజయ ఉలెన్ మిల్సు టెరీన్, టెరివూల్ షర్టింగులు, కోటింగులు సప్లయి మా ప్రత్యేకత ఒ.సి.యం. మిల్సు.

రక్కువ ధరలను చూచి నకిలీ రకములనుకొని మోసపోకండి. నేత చీరెలు రంగు పోయినచో వాపసు

## లక్ష్మీ డిపార్టుమెంటు స్టోర్సు ఫోన్ : 76033

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

అత్యుత్తమైన ఆహారపదార్థములను సేకరించి పరిశుభ్రముగా బాగుచేయించి ప్రజానీకమునకు సప్లయి చేయవలెననే మహదాశయముతో ప్రారంభింపబడి ప్రజల మన్ననలను పొందుతూ దిగ్విజయంగా నిర్వహించబడుచున్న ఆంధ్రదేశమునందలి మొట్టమొదటి డిపార్టుమెంటుస్టోర్.

నాణ్యమైన వస్త్రములు, పట్టుచీరెలు, టెరిలిన్సు టాయిలెట్లు, ఫ్యాన్సీ సామానులు వగైరా లభించును.

నాణ్యతకు, నమ్మికకు, శుభ్రతకు ప్రఖ్యాతి చెందినది. విజయవాడ వచ్చినప్పుడు తప్పక మా షాపునకు దయ చేయండి.

## లక్ష్మీ షోరూమ్ ఫోన్ : 77056

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

ఆంధ్రదేశములో మిక్కిలి పెద్దదైన ప్రత్యేక ఆధునిక బిన్నీ బట్టల షాపు

నాణ్యములో, మన్నికలో, రంగుల గ్యారంటీలో, ధర సరసత్వములో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అన్ని రకముల బిన్నీ వస్త్రములు మావద్ద కోకొల్లలుగా మిల్లువారి చేతను, ప్రభుత్వము వారి చేతను నిర్ణయింపబడిన కంట్రోలు ధరలకు లభించును.

స్కూలు పిల్లల యూనిఫారములకు కావలసిన అన్ని రకముల వస్త్రములును లభించును.

ఖాకి డ్రిల్లు, బ్లూడ్రిల్లు, తెలుపుడ్రిల్లు రకముల స్టాఫ్ యూనిఫారముల నిమిత్తము పెద్ద మొత్తములు సప్లయి చేయగలము.

## లక్ష్మీ సిల్కు హౌస్

రామచంద్రరావు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ.

విజయవాడ గవర్నరుపేట తూర్పు ప్రాంతవాసులకు అందుబాటులో వుండుటకే భారీ ఎత్తున నూతనముగా ప్రారంభింసబడిన ఆధునిక ఫాషన్ వస్త్రములషాపు, అన్నిరకముల నాణ్యమైన, గ్యారంటీ కల మిల్లు, చేనేత, సిల్కు, టెరిలిన్, పోలియస్టర్, వులెన్, టెరివూల్ వస్త్రములు రిటైలుగాను, హోల్‌సేల్‌గాను సరసమైన ధరలకు లభించును.

## M/s. శిష్టా లక్ష్మీపతి శాస్త్రి (ఫరం) ఫోన్ : 77052 Extn.

లక్ష్మీ జనరల్ స్టోర్సు మేడమీద 2వ అంతస్థులో

బ్రాంచి : కాంగ్రెసు ఆఫీసురోడ్డు, విజయవాడ-2

మావద్ద స్త్రీల డ్రెస్ మెటీరియల్ రకములు, రూబియా లాన్స్, ప్రింటు లాన్సు, చికిన్ ఫుల్‌వాయిల్స్ సెల్ఫ్ డిజైనులుగల చికెన్ లాన్సు, పిల్లల రెడీమేడ్ గౌన్లు, ఫ్రాకులు, బాబా సూట్లు, గ్లాస్కో మల్లులు — గ్యారంటీ రంగులు కలవి సరసమైన ధరలకు లభించును.

పిల్లల స్కూలు యూనిఫారము బట్టలు అన్ని స్కూళ్ళవి విరివిగా లభించును.

# పెరిగిన ధరలబట్టి కేంద్రం మేరకు కరువుభత్యం పెంచాలి

## యు. టి. యఫ్. రాష్ట్ర కార్యవర్గ తీర్మానం




యు. టి యఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలో 5-3-78న శ్రీ కె నారాయణరావు అధ్యక్షతన జరిగింది. తొలుత ప్రముఖ విద్యావేత్త, ఉద్యమ నాయకుడు, పశ్చిమబెంగాల్ మాజీ విద్యామంత్రి శ్రీ సత్య పియ రాయ్ మరణానికి తమ గాఢ సంతాప సానుభూతుల్ని తెలిపి మౌనం పాటించి సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది. శ్రీ సత్యప్రియరాయ్ జీవిత విశేషాల్ని యు. టి. యఫ్. కు ఆయనకు ఉన్న ఘనిష్ఠ సంబంధాన్ని వివరిస్తూ ఆయన మరణం మన ఉద్యమానికి తీరని లోటని శ్రీ యన్. సీతా రామాచారి, శ్రీ పి. వి. సుబ్బారాజుగారు ప్రసంగించారు.

శ్రీ ఎ. వెంకటస్వామి (ప్రధాన కార్యదర్శి) రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని సమీక్షిస్తూ ఫిబ్రవరి 15న రాష్ట్రవ్యాప్త ధర్నాను దిగ్విజయం చేసిన వేలాది టీచర్లకు జేజేలు చెప్పారు. పే కమిషనర్‌కు ఇచ్చిన రిపోర్టు సారాంశాన్ని, మొగల్తూరు, చిత్తూరు సమితుల్లో అధికారులవలంబిస్తున్న నిరంకుశ పద్ధతుల్ని, విజయవాడ హిందూ హైస్కూళ్ళ టీచర్ల పోరాటాన్ని వివరించారు. యు. టి. యఫ్. పోరాట సంస్థగా ఎలా ముందుకు పోతున్నదో సోదాహరణంగా సభ్యుల దృష్టికి తెచ్చారు. సభ్యత్వం 25వేలు దాటిందనీ, కార్యకర్తలు కోటాల్ని అధిగమించటానికి తీవ్రకృషి చేస్తున్నారని, అలాగే పత్రిక, చెన్నుపాటి భవననిధి క్యాంపెయిన్లు ఉధృతంగా సాగుతున్నవని సంఘ కార్యకలాపాల నివేదిక సమర్పించారు.

శ్రీ యం వెంకటరత్నం (ప్రధాన సంపాదకుడు) ఐక్య ఉపాధ్యాయ నివేదిక ప్రవేశపెడుతూ సర్క్యులేషన్ 5500 ఉన్నదని తీవ్ర కృషిసాగిస్తే ఈ నెలలో 6 వేలకు చేరుతుందనీ, నూతన సంవత్సరంలో పత్రిక సర్వాంగ సుందరంగా రూపొందటానికి తీసుకొన్న చర్యల్ని వివరించారు అలాగే జీవిత చందాలు 200 దాటినవనీ, పశ్చిమ గోదావరిజిల్లా వివిధ సమితుల్లో ప్రణాళికాబద్ధంగా వాటి సంఖ్యను పెంచుతున్నారనీ, అది ఆదర్శంగా అన్నిజిల్లాలు ప్రయత్నిస్తే యీసంవత్సరంలోనే అదిఇబ్బడిముబ్బడి కావచ్చని తెలిపారు. ఎన్నికల సందర్భంలో ప్రెస్ ఇబ్బందుల ఫలితంగా ఫిబ్రవరి సంచిక ఆలస్యమయిందని ఇక నెల నెలా సకాలంలో పత్రిక వెలువరించటానికి ప్రయత్నిస్తామని కార్యకర్తలందరి తోడ్పాటుతో జనరల్ క్యాంపెయిన్ దిగ్విజయ మయిందని పత్రికా నివేదిక సమర్పించారు.

నివేదికలపై చర్చల్లో పాల్గొంటూ శ్రీయుతులు టి. అంజిరెడి, సి. హెచ్. గోపాలరాజు, టి. కొండాచార్ కె. తిరుపాలు, డి. రామిరెడ్డి, యం. ఏసురత్నం వి శ్రీరామమూర్తి, పి. సూర్యనారాయణరాజు, కె సూర్యనారాయణరాజు, పి బి ముత్తారావు, పి వి. సుబ్బరాజు, ఆర్ రాఘవయ్య, పి కృష్ణమూర్తి, జి. మల్లయ్య యం. విజయకుమార్, యం. వీరారెడ్డి, బి. వెంకటసుబ్బయ్య, యం. నరహరి, ఆర్, రాయన్న, పి. సోమయ్య. యం కోటయ్యగార్లు తమ తమ జిల్లాల ఉద్యమ పరిస్థితుల్ని వివరించి ఉద్యమాభివృద్ధికి తగు సూచనలు చేసిన తర్వాత ఏకగ్రీవంగా నివేదికలు ఆమోదింపబడ్డాయి

తర్వాత నిర్మాణం, భవిష్యత్ కార్యక్రమాలపై శ్రీ వి. వెంకటస్వామి, జులైలో తెలంగాణాలో జరుగబోవు యం యల్ సి. ఎన్నికలపై శ్రీ ఆర్. రాఘవయ్య, భవన నిధిపై శ్రీ యం. వెంకటరత్నం, ఉద్యమ తరగతులపై శ్రీ డి. రామిరెడ్డి నివేదికలు ప్రవేశపెట్టారు వాటిపై చర్చలు జరిగి తగు నిర్ణయాలు తీసుకోబడ్డాయి.

పిదప పెరిగిన ధరల్నిబట్టి కేంద్రం మేరకు వెంటనే కరువుభత్యం పెంచాలనీ, రాష్ట్రవ్యాప్త ధర్నాలో డిమేండ్ చేసిన వివిధ సమస్యల్ని రాష్ట్ర నూతన పభుత్వం పరిష్కరించాలని, రిటైర్‌మెంట్ వయసు 60 సం. లకు పెంచాలని నిర్బంధ రిటైర్‌మెంట్‌కు గురియైన వారందరికీ తిరిగి ఉద్యోగాలివ్వాలని, నెలల తరబడి జీతాలులేక అవస్థలు పడుతున్న ఎయిడెడ్ టీచర్లకు వెంటనే జీతాలివ్వాలని, తుఫాను అడ్వాన్స్ అందించాలని, సి. డి. మొత్తాల్ని వెంటనే విడుదల చేయాలని విజయవాడ హిందూ హైస్కూళ్ళ టీచర్ల సమస్యల్ని వప్పందం మేరకు వెంటనే పరిష్కరించాలని శ్రీ కె. భద్రయ్య వివిధ తీర్మానాల్ని ప్రవేశపెట్టేరు అవి ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.

చివరికి విజయవాడ పట్టణ యు. టి. యఫ్. శాఖ ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. సుబ్బయ్య తమ పోరాటానికి అండదండ

లిచ్చిన వివిధ సమితి, జిల్లా శాఖలకు అభివందనలు తెల్పుతూ, అతి త్వరలో పట్టణశాఖ వందలాది సభ్యులతో పటిష్ఠం కాగలదని హర్షధ్వానాల మధ్య ప్రకటించి తమ సన్నద్ధతను వెల్లడించారు !

ప్రధాన కార్యదర్శి అభివందనాలతో సమావేశం దిగ్విజయంగా ముగిసింది.

## సామర్లకోట సమితి

సమితి యు టి యఫ్ శాఖవిస్తృత సహవేశం7-3-78న శ్రీ కె బి శాస్త్రిగారి అధ్యక్షతన జరిగింది మొత్తం 80 మంది కార్యకర్తలు హాజరయ్యారు పి వేమవరంపాఠశాల ఉపాధ్యాయునిపై జరిగిన దౌర్జన్యానికి నిరసనగా 14-3-78 న అందరు సమితి ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాలలకు హాజరుకావాలని తీర్మానించారు. (దౌర్జన్య వివరాలు వేరొకచోట ప్రచురింపబడ్డాయి).

సమావేశానికి జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ పి. బి. సుబ్బారావు, కోరుకొండ, పిఠాపురం సమితి సంఘ కార్యదర్శులు శ్రీ ఆర్. ప్రసాదరావు, ఎల్. సోమరాజుగార్లు దౌర్జన్యాన్ని ఖండిస్తూ తమ మద్దతు ప్రకటించారు పిదప ఊరేగింపుగా సమితి ఆఫీసుకు వెళ్ళి సదరు విషయం బి డి ఓ. గార్కి మెమోరాండం ఇచ్చి చర్చించారు.

## గుంటూరు జిల్లా యు. టి. యఫ్ పురోగతి

ఫిబ్రవరి 13న రాష్ట్రవ్యాప్త ధర్నాను పురస్కరించుకొని జిల్లాశాఖ స్థానిక సమస్యలపై జడ్. పి. కి, డి. యి. ఓ. కి, యల్. యఫ్. అకౌంట్ వారికి ధర్నా నోటీసు ఇచ్చింది. దానిపై 9-2-78న జడ్. పి. అధికారులు సంఘ ప్రతినిధులతో సమావేశం జరిపి చర్చించి కొన్ని సమస్యలపై వెంటనే ఆర్డర్లు ఇవ్వటం జరిగింది. ధర్నా రోజు కలెక్టర్, డి. యి ఓ సంఘ ప్రతినిధుల్ని ఆహ్వానించారు శాసనమండలి సభ్యులు శ్రీ యం జె. మాణిక్యారావుగారి ఆధ్వర్యాన జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టి అంజిరెడ్డి, అధ్యక్షుడు శ్రీ యం. రామన్న, ఉపాధ్యక్షుడు శ్రీ యన్. వి. బసవయ్యగార్లు సంప్రదింపుల్లో పాల్గొన్నారు. వివిధ సమస్యల్ని పరిష్కరించటానికి అధికారులు హామీ లిచ్చారు.

టీచర్ల కదలిక, సంఘానికిచ్చిన ప్రోత్సాహ ఫలితంగా జడ్. పి నుండి 30 రోజులలోపు లీవు శాంక్షనుచేసే అధికారం ప్రధానోపాధ్యాయులకు ఇచ్చే ఉత్తర్వు వెలువడింది 64-70 సం. లలో పంచాయిత్ ఎన్నికలకు, అందరికి ఎరెండ్ లీవు క్రెడిట్ చేయటానికి అంగీకరించారు రిక్వెస్టు బదిలీకి కూడా తాలూకా లోపల 1రోజు, తాలూకా బయట 2రోజులు జాయినింగ్ టైమ్ ఇవ్వటానికి ఒప్పుకొన్నారు. వేసవిలో ఓటర్ల జాబితాలు వ్రాసినవారికి 13 రోజుల ఎరెండ్ లీవు ఇచ్చేదానికి అంగీకరించారు. 10వ తరగతి బోధిస్తున్న హైయర్ పి. యి. టి. లను పోస్టులతో నిమిత్తం లేకుండా హైయర్ స్కేలు ఇస్తామన్నారు. 1973లో వేసవిలో N ఎ క్లాసు నడిపి, సమ్మె చేయని వారందరికి 23 రోజులు అరెండ్ లీవు క్రెడిట్ చేస్తామన్నారు. ఖాళీ పోస్టులను నింపటానికి మోర్జంపాడు హైస్కూలు టీచర్లను రీ-ఇన్‌స్టేట్ చేయటానికి, క్రొత్త హైస్కూళ్ళలో నైట్‌వాచర్ల నియామకానికి అంగీకరించారు హెడ్‌మాస్టర్ల ప్యానల్ అప్రూవ్ చేశారు. వారికి మార్చి 15 నుండి అమలులోకి వచ్చునట్లు పోస్టింగు ఆర్డర్లు ఇస్తామన్నారు. సమితినుండి సమితికి మ్యూచువల్ బదిలీలు ఏప్రియల్ 24 నుండి అమలులోకి వచ్చేట్టు ఆర్డర్లు ఇస్తామన్నారు. గ్రూపు లెక్కల విధానం రద్దుచేసి ప్రతి పాఠశాలకు జూన్ నెల నుండి లెక్కలు ఇవ్వటానికి ఒప్పుకొన్నారు. ఇలా జడ్. పి నుండి 25 సమస్యల పరిష్కారం సాధించటం జరిగింది. అలాగే ఎయిడెడ్ టీచర్లకు చెందిన వివిధ సమస్యలు దాదాపు 18 డి యి ఓ. ఆఫీసులోను, యల్ యఫ్. ఆఫీసులోను చర్చింపబడి పరిష్కార చర్యలు తీసుకోబడ్డాయి ఈ విధంగా జిల్లా ఉపాధ్యాయుల సంఘటిత శక్తి ఫలితంగా యు టి. యఫ్. ఆధ్వర్యాన అనేక సత్ఫలితాలు సాధించటం జరిగింది.

## చిలకలూరిపేట ఏరియాలో యు. టి. యఫ్. దిగ్విజయ యాత్ర

సమస్యలపై తీవ్రంగా కదిలి పనిచేయటంతో జిల్లాలో యు. టి. యఫ్. సభ్యత్వం 3100 చేరింది. నాల్గువేలు పూర్తిచేసి ఇంకా ముందుకుపోవటానికి కార్యకర్తలు జిల్లా అంతటా తీవ్ర కృషి సాగిస్తున్నారు. దానిలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ టి. అంజిరెడ్డి నాయకత్వాన శ్రీయుతులు సి హెచ్. సుబ్బారావు (బి. యిడి) యం నరసింహారావు (పి యి టి) బి కోటయ్య, (బి యిడి) బాపిరెడ్డి (పి యి.టి), సాంబశివరావు (బి యిడి) గార్లు దళంగా పర్యటించి నాదెండ్ల సమితిలోగల వివిధ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలోను చిలకలూరిపేట పట్టణంలోను సభ్యత్వ క్యాంపెయిన్ సాగించి 110 సభ్యత్వం, 25 పత్రికల చేర్పించారు. శ్రీ పావులూరి కృష్ణమూర్తి ఆనరియాతు బాధ్యులుగా ఉండి కార్యక్రమాన్ని ముందుకు తీసుకు పోతున్నారు. ఉపాధ్యాయులు అపారాదరణ ప్రదర్శిస్తూ సంఘ సభ్యులుగా చేరుతున్నారు.

## పేద ఉపాధ్యాయుని కుటుంబానికి ఖమ్మం పట్టణ శాఖ సాయం

ఖమ్మం పట్టణంలో రిక్కాబజారు గవర్నమెంటు హైస్కూల్లో పనిచేస్తూ శ్రీ వి. నరసింహారావుగారు దాదాపు6నెలలనుండి కాన్సర్ వ్యాధితో బాధ పడుతూ మార్చి 2న మరణించారు. వారికి ఆర్గురు ఆడపిల్లలు పెద్ద కుటుంబం యు. టి. యఫ్ పట్టణశాఖ పక్షాన వార్కి జోహార్లు అర్పించి, కుటుంబరక్షణకు విరాళాల విజ్ఞప్తి చేయబడింది. ఇప్పటికి నయాబజారు హైస్కూలునుండి రు. 250/, రిక్కా బజారు హైస్కూలునుండి రు 100/లు, శాంతినగర్ హైస్కూలుండి రు 100/- వీరి కుటుంబానికి అందజేసినందుకు పట్టణశాఖ దాతల్ని అభినందిస్తున్నది.

## సన్మానం

ప్రకాశం జిల్లా ఉలవపాడు రేంజిరిప్యూటీ ఇనస్పెక్టరుగా పనిచేసి రిటైరయిన శ్రీ ఎ. కోటేశ్వరరావుగారిని సమితిలోని 8టి.ఎ. సెంటర్ల ఉపాధ్యాయులు సన్మానించారు.

## తూ. గో జిల్లాలో ఏజన్సీ ఉపాధ్యాయుల సమస్యలపై అధికారులతో చర్చలు-ఫలితాలు

2-2-78 న జిల్లా సంఘ అధ్యక్షుడు శ్రీ పి బి ముత్తారావు మారేడు మిల్లి సమితి టీచర్లకు చెందిన 17 సమస్యల్ని మెమోరాండం రూపంలో బి డి. ఒ గారి దృష్టికి తీసుకువెళ్ళి చర్చించారు. అధికారులు సమస్యల్ని పరిష్కరిస్తామని, 21-3-78 న గెద్దాడ సెంటర్‌లో ఉపాధ్యాయుల కామన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ యిచ్చారు అలాగే ప్రాజెక్ట్ ఆఫీసర్‌ని కాకినాడలో కలసి మెమోరాండం ఇచ్చారు ఆయన వెంటనే వివిధ సమితులలో గల సమస్యల్ని పరిష్కరించటానికి చర్యలు తీసుకొంటామన్నారు ఏప్రిల్ 20 లోపల ఏజన్సీ ఉపాధ్యాయ మహాసభ జరపమని పి ఒ గారు కోరేరు. దానికి సన్నద్ధులు కావలసిందిగా శ్రీ ముత్తారావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వరంగల్ శాఖ

జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. మల్లయ్య 22-2-78 న నర్సంపేట సమితి బి. డి. ఒ గారిని కలిసి శలవులమంజూరు, బాల్వాడీ సెంటర్ల కంటెంజెన్సీ బిల్స్ విషయమై రాయబారాలు జరిపేరు అలాగే 4-3-77న జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని కలిసి, పలువురు విద్యార్థుల రెన్యువల్ స్కాలర్ షిప్పులు మంజూరు కాని పరిస్థితి చర్చించి 15 మందికి అప్పటికప్పుడు శాంక్షను అయేట్టు చూడటం జరిగింది. ట్రైబల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు క్రింద నడుపబడు వయోజన విద్యా కేంద్రాలలో నిట్యూటర్స్‌ను రెమ్యునిరేషన్ ఇవ్వాలని ప్రాతినిధ్యం జరిపి హామీలు పొందటం జరిగింది.

## మహబూబ్‌నగర్ జిల్లాలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం

ఫిబ్రవరి 13 న జరిగిన ధర్నా సందర్భంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీ ననుసరించి 4-3-78 న జడ్ పి. కార్యాలయంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. అధికారుల తరపున జడ్. పి. సెక్రటరీ, డి. యి. ఓ, జడ్. పి. విద్యాధికారి, యు. టి. యఫ్. తరపున రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ యం. నరహరి, జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ కె. రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ విజయకుమార్, కల్వకుర్తి సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఆలీ అహమ్మద్, అచ్చంపేట సమితి శాఖ పక్షాన శ్రీ చంద్రమౌళి చర్చల్లో పాల్గొన్నారు.

జి పి. యఫ్. అకౌంట్ స్లిప్పులు జూన్‌లోగా పూర్తిగా అందజేస్తామని, ఫేమిలీ బెనిఫిట్ స్కీము కార్డులు అన్ని సమితులకు అందజేయటానికి చర్యలు తీసుకుంటామనీ, ఖాళీ పోస్టులు ప్రభుత్వానుమతి రాగానే పూరిస్తామని, అర్హులైన యస్. జి. టి. టీచర్లకు ప్రమోషన్లు ఇస్తామని, హెచ్. పి. సి. రికమెండేషన్ ప్రకారం 28-8-51 నుండి 31-10-58 వరకు రావలసిన ఎరియర్స్ విషయమై ప్రభుత్వానికి వ్రాశామనీ, ఎలాట్‌మెంట్ రాగానే ఇస్తామనీ, డి. యస్. సి నిర్వహించి తాత్కాలికోపాధ్యాయులకు సర్వీసు భద్రత కల్పిస్తామనీ, జడ్. పి. లోగల ప్రభుత్వోపాధ్యాయులకు సరెండర్ లీవు సౌకర్యం క్లారిఫికేషన్ రాగానే కల్పిస్తామనీ, సెలక్షన్‌గ్రేడ్ పోస్టుల విషయంలో జడ్చర్ల, కొల్లాపూర్, వనపర్తి, మక్తల్ సమితుల నుండి, 15 హైస్కూళ్ళ నుండి వివరాలు రాలేదని వచ్చిన వెంటనే సీనియారిటీ లిస్టు తయారుచేసి ప్రమోషనులు ఇస్తామని చర్చలు జరిగిన అన్ని సమస్యలపై తగు చర్యలు తీసుకొంటామని హామీలివ్వటం జరిగింది. దాదాపు 30 సమస్యలపై అధికారులతో చర్చించటం, వివిధ వివరణలు పొందటం జరిగింది.

## మిర్యాలగూడెంలో పాఠశాల భవనంలేక బాలికల దుస్థితి

మిర్యాలగూడెం నల్లగొండజిల్లాలో అభివృద్ధి చెందిన తాలూకాల్లో మొదటిది. గతంలో ఇచ్చటగల గరల్స్ హైస్కూలు అద్దె భవనంలో ఉన్న కారణంగా 1976 లో యజమాని బలవంతంగా ఖాళీ చేయించటంతో దాదాపు 400 మంది బాలికలు బజారున బడవలసి వచ్చింది. కొంతకాలం పాఠశాల మూసి వేయటం నిరాహార వ్రతాలు జరగటం, భవన నిర్మాణానికి హామీలు ఇవ్వటం జరిగింది కాని తర్వాత దాన్ని పట్టించుకొన్న నాథుడులేడు.

ఆ కారణంగా హైస్కూలు తరగతులను, గాంధిపార్కులోని ప్రాథమిక పాఠశాలలోకి మార్చటం జరిగింది. ఫలితంగా షిఫ్టు పద్ధతిలో, చాలీచాలని గదులలో, చెట్లక్రిందా, ఎండలోనూ క్లాసులు నిర్వహింపబడుతున్నాయి. ప్రభుత్వమిచ్చే నామమాత్రపు కిరాయికి పట్టణంలో పాఠశాలకు సరిపోయే భవనాలు దొరకవు. కాన పాఠశాల నిర్మాణానికి ప్రజలంతా కదలాలని, వదాన్యులు పూనుకోవాలని జిల్లా యు టి యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు.

★

## మొవ్వ రేంజి స్కూళ్ళ సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్

# లంచగొండితనం అరికట్టండి

అసలే మనదేశం విద్యలో వెనుకబడివున్నది గ్రామసీమల్లో చదువులేని వారి శాతం ఇంకా అధికంగా వున్నది. ఈ స్థితిలో వున్న పాఠశాలల నయినా సక్రమంగా నడపటం తమ వృత్తి ధర్మాన్ని సక్రమంగా నెరవేర్చే టీచర్లను ప్రశాంతంగా బ్రతకనీయటం అధికారుల కర్తవ్యం.

కాని మొవ్వరేంజికి చెందిన స్కూళ్ళల్లో విపరీత భయభ్రాంత స్థితి ఏర్పడింది గతనాల్గు సంవత్సరాలనుండి ఇక్కడ స్కూళ్ళ సీనియరు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీ వి. రామారావు గారి అక్రమాలు, అన్యాయార్జనలను ఎందరో టీచర్లు తల్లడిల్లుతున్నారు. వీరి లంచగొండితనానికి బలిఅవుతున్నారు.

వసూళ్ళకు ఏజంట్లను కుదుర్చుకోవటం. వాళ్ళ ద్వారా బలవంతపు వసూళ్ళు చేయటం వీరి రివాజు సమితి స్కూళ్ళలో విజిట్‌కు ఒక రేటు, ఇన్‌స్పెక్షన్‌కు మరొక రేటు. ఎయిడెడ్ స్కూళ్ళలో ఇబ్బడి ముబ్బడి రేటు.

టీచర్లను విభజించి పాలించటం కులభేదాల్ని రెచ్చగొట్టటం అవార్డుల ఆశలు పెట్టి ఏజంట్లను తయారుచేసుకోవటం వీరి పాలనలో మామూలయిపోయింది వీరు ఇన్‌ఛార్జీ యి. ఓ గా ఉన్నప్పుడు దాదాపు 160 మందిని అక్రమ బదలీలకు గురిచేశారు. భార్యాభర్తల్ని విడదీయటం, జి. ఓ. కు వ్యతిరేకంగా బదలీలు చేయటం, దాన్ని పురస్కరించుకొని వందలాది డబ్బు గుంజటంలాంటి అన్యాయాలకు, అక్రమాలకు లెక్కేలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే వీరి లంచగొండితనానికి గురికాని టీచర్ సమితి రేంజిలో ఒక్కరూలేరు. వీరు తమ గోడును విద్యామంత్రివాకా విన్నవించుకోవటంకూడా జరిగింది. ఇక లేడీ టీచర్లను అసభ్యంగా మాట్లాడడం మీకు దిక్కున్నచోట చెప్పుకోండని బెదిరించటం సర్వసాధారణం విరివిగా నోళ్ళుగొట్టి సంపాదించిన వేలాది డబ్బుకు అనేక రుజువులున్నాయి

ఇదంతా ఒకదోపిడీ అయితే ఈమధ్య పెళ్ళి శుభలేఖల పేరుతో వీరి దారి దోపిడీ మరింత అధికమయింది సమితిలోగల ప్రతి టీచర్‌కు శుభలేఖలు పంపటం, చదివింపుల పేరుతో వేలాది ధనం గుంజటానికి ప్లాను వెయటం జరుగుతున్నది.

పై అధికారులు వీరి అక్రమాల్నుండి, అన్యాయాల నుండి, దారి దోపిడి నుండి టీచర్లను రక్షించాలని, వెంటనే వీరిపై బహిరంగ విచారణ జరిపి పాఠశాలల్లో ప్రశాంతత కాపాడాలని సమితి యు. టి. యఫ్. శాఖ డిమాండు చేస్తున్నది. విద్యాభిమానులు, తలిదండ్రులు ప్రజలు వీరి లంచ గొండితనాన్ని గర్హించి టీచర్లను రక్షించాలని సమితి యు. టి. యఫ్. శాఖ విజ్ఞప్తి చేస్తున్నది.

## పెందుర్తి సమితిశాఖ

సమితి యు. టి. యఫ్. శాఖ కౌన్సిల్ సమావేశం జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ పి సాంబమూర్తి ఆధ్వర్యాన 5-3-78న గోపాలపట్నంలో ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. మొదట బెంగాల్ ఉపాధ్యాయ ఉద్యమనేత శ్రీ సత్యప్రియరాయ్ మరణానికి సంతాపం తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించబడింది.

సమితిశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. యం. రామకృష్ణారావు సమర్పించిన కృషి నివేదికపై చర్చలలో శ్రీయుతులు కె. సత్యానందం, వై. ఆనందరావు, వి. సంజీవరావు ప్రభృతులు పాల్గొని ఉద్యమాభివృద్ధికి తగు సూచనలు చేశారు. వివిధ సెంటర్ శాఖల కార్యదర్శులు రిపోర్టులిచ్చారు. చర్చానంతరం నివేదికలు ఏకగ్రీవామోదం పొందాయి.

పిదప అధ్యక్షులుగా శ్రీ జి. యం రామకృష్ణారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. సత్యానందం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వై ఆనందరావు, కార్యదర్శిగా శ్రీ పి విజయకుమార్, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు వి సోమయాజులు, సి హెచ్ సూర్యనారాయణ, బి వి పార్వతీశం, వి సంజీవరావు, యం జార్జి, యం వి యస్ యస్ మూర్తి, పి. విలాసకుమార్. కె. పైడిరాజు, వి. పెద్దినాయుడు, యం. కామరాజు, ఆర్. భాగ్యవతమ్మ ఎన్నికయ్యారు. మరొక ఉపాధ్యక్షుని, కోశాధికారిని ఎన్నుకోటానికి కార్యవర్గానికి అధికారమిచ్చారు.

సమితి సంఘ ఆర్థికపుష్టికై శ్రీయుతులు వై పద్మనాభరావు (రాష్ట్ర కౌన్సిలర్) హెచ్ అచ్యుతరామయ్య (జిల్లాశాఖ ఉపాధ్యక్షులు), కె సత్యానందం గార్లు ప్రతినెలా రు 5లు ఇచ్చుటకును, శ్రీ సి హెచ్ సూర్యనారాయణ ప్రతినెలా రు 3/-లు ఇచ్చుటకును, శ్రీ ఆర్ సాంబమూర్తి పట్నాయక్ ప్రతినెలా రు 2లు ఇచ్చుటకు వాగ్దానం చేసి మార్చినెల విరాళాలు సమావేశంలోనే చెల్లించారు.

సమితిశాఖ విశాఖజిల్లా ఉద్యమంలో అగ్రభాగాన ఉండి, ఉపాధ్యాయులందరి సామూహిక కోర్కెలను సాధిస్తున్నందుకు, ఇటీవలి ధర్నాలో సమితినుండి ఎక్కువమంది కార్యకర్తలు పాల్గొన్నందుకు జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి బాబూరావు అభివందనలు తెల్పారు సి డి చెల్లింపులో చొరవతో సాధించి తెచ్చి అందరికీ అందించిన కృషికి జిల్లాశాఖ తన సంతృప్తి ప్రకటించింది.

పిదప విశాఖపట్నం టౌన్‌కు 8 కిమీ లోపుగల టీచర్లకు ఇంటిఅద్దె అలవెన్సు వెంటనే ఇవ్వాలని వివిధ తీర్మానాలు ఆమోదించబడ్డాయి

## ఇందుకూరుపేట సమితి

సమితి సమన్వయ సమావేశం 21-2-78న సమితి కార్యాలయంలో జరిగింది. అధికారుల తరపున శ్రీ స్పెషల్ ఆఫీసర్, బి డి ఓ, మేనేజరు, విద్యావిస్తరణాధికారిగార్లు హాజరయ్యారు. యం యల్ సి శ్రీ మాధవరావుగారి ఆధ్వర్యాన యు టి యఫ్ తరపున రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె తిరుపాలు, సమితిశాఖ అధ్యక్షుడు శ్రీ బలరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

విజ్ఞప్తి పత్రంలో ఇచ్చిన 17 ఉపాధ్యాయ సమస్యలపై సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయి. గత రెండు సమన్వయ సమావేశాలలో హామీలిచ్చిన సమస్యల్ని కూడ సంఘ ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలన్నిటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకొనుటకు అధికారులు అంగీకరించారు.

## కోట సమితి

నెల్లూరుజిల్లా కోట సమితి యు. టి. యఫ్. శాఖ సర్వసభ్య సమావేశం జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ యం. పోతురాజుగారి అధ్వర్యాన కోట, జడ్. పి హైస్కూల్లో 26-1-78 న జరిగింది. రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె తిరిపాలు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ ఎ. పరబ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కొండాచారిగార్లు ఆ సమావేశానికి హాజరై జిల్లా, రాష్ట్ర ఉద్యమ రిపోర్టు లిచ్చారు, పిదప సమితి శాఖకు అధ్యక్షులుగా శ్రీ కె. ఆదిశేషారెడ్డి, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ ఆర్. భాస్కరరెడ్డి, కె. సుందరరామయ్య, వి జీవానందం జి ప్రభాకరరావుగార్లు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. కె. హజ్జాన్, కార్యదర్శులుగా సర్వశ్రీ బి. సుందరం, వి సుబ్బరామయ్య పి రమణయ్య యి. అ బహంగార్లు వివిధ సెంటర్లనుండి 15 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. సభ్యత్వం 347 చేరిందనీ పత్రికలు 50 పూర్తయ్యాయనీ సభ్యత్వం 500 పత్రికలు 100 పూర్తి చేయాలనీ కార్యక్రమం తీసుకొన్నారు శ్రీ సుందరరామయ్యగారి అభివందనాలతో సమావేశం జయప్రదంగా ముగిసింది.

## నెల్లూరుజిల్లా పరిషత్తు ఉపాధ్యాయుల సి. డి. కై. యం. యల్. సి. శ్రీ మాధవరావు, జిల్లా యు. టి. యఫ్. శాఖల తీవ్ర కృషి

తుఫాను ఫలితంగా మొత్తం సి. డి. ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన వెంటనే జిల్లా యు టి. యఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి కొండాచారి అన్ని పాఠశాలలకు సర్క్యులర్లు పంపి దరఖాస్తు ఫారాలు సేకరించారు. శ్రీ మాధవరావు అందరికి విడివిడి సర్టిఫికెట్లు ఇచ్చారు జడ్. పి తో అనేక రాయబారాలు జరిపి అకౌంట్లు పంపేట్టు కృషిచేశారు. అక్రమ వసూళ్ల అరికట్టాలని సర్క్యులర్లు ప పారు యల్. యఫ్. ఆడిట్ డైరెక్టరుగార్కి ఫిబ్రవరిలో డి ఒ. లెటర్ వ్రాశారు. అంతేగాక మార్చి 4 న ఇద్దరూ హైదరాబాద్ వెళ్ళి 8 వ తేదీన పాత, కొత్త సి. డి లకు చెందిన మొత్తము డ్రాఫ్టులు షుమారు 16 లక్షల విలువ గలవి స్వయంగా తెచ్చి జడ్. పి కి అందజేశారు. ఈవిధంగా సంఘ పక్షాన సి. డి. చెల్లింపుకు అపూర్వ కృషి చేయబడింది.

## అవినీతి నిలయాలైన కావలి తంబళ్ళగుంట, వరకలిపూడి ఎయిడెడ్ పాఠశాలల్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి

### నెల్లూరు జిల్లా శాఖ డిమాండ్

పై పాఠశాలలు అనేక అవినీతి కార్యకలాపాలకు, అక్రమాలకు ఆలవాలంగా ఉంటున్నవి. ఉపాధ్యాయులకుగాని విద్యార్థులకుగాని రక్షణలేదు గ్రామస్థులనుండి అనేక రిపోర్టులు అధికారులకు పంపబడినవి. కాన తక్షణం వాటిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని జిల్లాశాఖ తరపున శ్రీ టి కొండాచారి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

## ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లకు యస్. యస్. సి. నిబంధన రద్దుచేయాలి

అనేక ఆందోళనల ఫలితంగా 13-5-64 కు ముందు నియమింపబడిన ఉపాధ్యాయులకు మాత్రమే యస్. యస్ సి. కావాలనే నిబంధన రద్దుచేస్తూ జి. ఓ. యం. యస్. నెం. 568 తేదీ 21-5-76 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. 64 నుండి 74 మధ్యకాలంలో నియమింపబడిన వారికి కూడ ఈ నిబంధన రద్దుచేయ వలసిందిగా యు టి యఫ్. అనేక విజ్ఞప్తులు చేసింది. విద్యామంత్రి దానికి అంగీకరించినా జి ఓ. ఈనాటికి రానందున 21-5-78 న అట్టివారిని సర్వీసునుండి తీసివేసే ప్రమాదమున్నది. కాన 10 వ తరగతి కావాలనే నిబంధన రద్దు జి ఓ ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ నెల్లూరుశాఖ విజ్ఞప్తి చేస్తున్నది.

## పోరాటాలు - విజయాలు

### మొగల్లూరు సమితిలో

చిరకాల అపరిష్కృత సమస్యలపై సమితిశాఖ రిలే నిరాహారదీక్ష పూనటం, దానిపై బి డి ఓ గారి కక్షా చర్యలు, వాటిని ఉపసంహరించాలని జరుగుతున్న ఆందోళన పాఠకులకు తెలిసిందే ఆ సందర్భంగా సమితి స్పెషల్ ఆఫీసర్ 11-3-78న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. చర్చల ఫలితంగా కక్షాచర్యలు ఉపసంహరించుకోటానికి, మిగిలిన 23 సమస్యలు పరిష్కరించటానికి యాజమాన్యం అంగీకరించింది.

రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న ఉపాధ్యాయులకు మినహాయించిన జీతాలు 20-3-78లోగా చెల్లిస్తామని, శలవులు వెంటనే మంజూరు చేస్తామని, వారికి రావలసిన ఇంక్రిమెంట్లు శాంక్షన్ చేస్తామని, సప్లిమెంటరీబిల్స్, మార్చినెల జీతాలలో చెల్లిస్తామని అన్యాయంగా జరిగిన బదిలీలను సరిజేస్తామని అలాగే 102 మందికి ప్రొబేషన్ డిక్లరేషన్స్, 21 మందికి మూడవ వెయిటేజి యఫ్ బి

యఫ్. చెల్లింపు మొదలైన సమస్యల్ని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

సదరు చర్చలు సమితి బి డి. ఓ; మేనేజర్, విద్యా విస్తరణాధికారి ఎదుట జరిగాయి. సంఘం పక్షాన సమితి యు టి. ఎఫ్. అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పోలిశెట్టి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి పాల్గొని పై ఒడంబడిక సాధించటం జరిగింది.

## చెన్నే కొత్తపల్లి సమితిలో

అనంతపురంజిల్లా, చెన్నే కొత్తపల్లి సమితిలో చిరకాల అపరిష్కృత సమస్యలపై, వివిధ వ్యక్తిగత సమస్యలపై మేనేజిమెంటుకు నోటీసు ఇచ్చి 11-3-78 న జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బి వెంకటసుబ్బయ్య అమరణ నిరాహార దీక్షకు సిద్ధం కావటం జరిగింది. దానిపై మేనేజిమెంటు కదిలి లిఖిత పూర్వక ఒడంబడికకు వచ్చింది.

1971 లో ఎన్యూమ రేటర్లుగా పనిచేసిన టీచర్లకు రావల్సిన ప్రతిఫలం తెప్పించి త్వరలో ఆ మొత్తాల్ని చెల్లించే చర్యలు తీసుకొంటామని, కండక్టర్స్ జీతాలు డ 18 + డి. ఏ. ఒక మాసం లోపల అమలుజరుపుతామని, డూప్లికేట్ సర్వీస్ రిజిష్టర్లు వేసవిలో పూర్తిచేస్తామని, 1976 మరియు 77 లలో బదిలీ అయిన టీచర్ల సర్వీసు ఎంట్రీలు నమోదు చేస్తామని, పట్టభద్రుల కివ్వాల్సిన అదనపు ఇంక్రిమెంట్లు సీనియారిటీ లిష్టులు అక్రమ బదిలీలు మొదలగు సమస్యల్ని పరిష్కరిస్తామని. శ్రీ బి. వెంకట సుబ్బయ్యగారి మ్యూచువల్ బదలీ 28-4-78 న అమలుకు వచ్చునట్లు ఆర్డరు ఇస్తామని, సమితి యు. టి. యఫ్ శాఖకు సమన్వయ సమావేశాలను పిలుస్తామని అంగీకరించటం జరిగింది

పై పోరాటం సమితిలో మంచి సంచలనం తెచ్చింది ఆ సందర్భంగా జిల్లా కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. దానిలో శ్రీ మైనేని పాల్గొని సంఘాన్నింకా పటిష్ఠంగా ముందుకు తీసుకుపోవల్సిన అవసరాన్ని వివరించారు ముఖ్యంగా పై ఒడంబడిక సాధించటానికి సమితి స్పెషల్ ఆఫీసర్, మేనేజర్, విద్యా విస్తరణాధికారి విశేషంగా తోడ్పడ్డారు.

పై లిఖితపూర్వక ఒడంబడికపై జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులేగాక శ్రీ మైనేని ఇతర ముఖ్య కార్యకర్తలు, అధికారులు సంతకాలుచేసి వెంటనే దానిని అమలులోకి తెచ్చే చర్యలు తీసుకోబడ్డాయి. వ్యతిరేకులు ఎన్ని మోకాళ్ళు అడ్డంపెట్టినా దుష్ప్రచారం చేస్తున్నా సమస్యా పరిష్కారానికి నిర్విరామ కృషి ద్వారా ఉపాధ్యాయుల అభిమానాన్ని పొందుతూ ఇంకా ముందుకు పోవటానికి జిల్లా శాఖ కృతనిశ్చయాన్ని ప్రకటించింది.

## మత్స్యపురి

30-1-78 న మొగల్తూరు సమితిలోని, మత్స్యపురి జడ్. పి. హైస్కూల్లో హెడ్మాష్టరుగారి అధ్యక్షతన ఉపాధ్యాయ సమావేశం జరిగింది. దానిలో యు టి యఫ్ కార్యకర్త శ్రీ పి. వెంకటేశ్వరరావు యు టి. ఎఫ్. ఆశయాల్ని, కార్యక్రమాల్ని వివరించారు. ఉపాధ్యాయులంతా సంఘ సభ్యత్వాన్ని స్వీకరించారు. అలాగే తుందుర్రు హైస్కూలు టీచర్లంతా సంఘ సభ్యులుగా చేరారు.

## పర్చూరు సమితి

11-3-78 న సమితి నూతన కార్యవర్గ ఎన్నికలు, శ్రీ వి. కోటేశ్వరరావు (చీరాల పట్టణ యు. టి. ఎఫ్. కార్యదర్శి) పర్యవేక్షణలో జరిగాయి అధ్యక్షులుగా శ్రీ కె ఆశీర్వాదం, ఉపాధ్యక్షులుగా : సర్వశ్రీ వై సుబ్బారెడ్డి సి హెచ్ వీరయ్య, పఠాన్‌జాన్ ప్రధాన కార్యదర్శిగా । శ్రీ షేక్ మస్తాన్, కార్యదర్శులుగా : సర్వశ్రీ కె రంగారావు, సి హెచ్. సుబ్బరాజు. యం. వి. సుబ్బారావు మరి 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. పిదప ఎయిడెడ్ టీచర్లందరికీ కుటుంబ సంక్షేమ పథకం అమలుపరచాలనీ, 1-11-58 రీఫిక్సేషన్ బకాయీలు విడుదల కావాలనీ, 1-4-63 బకాయిలు వెంటనే చెల్లించాలనీ, తాత్కాలిక ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజ్ చేయాలనీ, కండక్టర్స్‌ను రివైజ్‌డ్ స్కేలు ప్రకారం జీతాలివ్వాలనీ వివిధ తీర్మానాలు చేశారు.

## శ్రమ ఒకరిదీ .... పేరు ఇంకొకరిదీ

కష్టపడి పనిచేసేది ఒకరూ, కాకాలుబట్టి పైరవీతో పబ్బాలు గడుపుకొనేదింకొకరూ అన్నట్టు జి. ప. టీచర్స్ అసోసియేషన్, నెల్లూరువారి పేరుతో వెలువడిన 10-3-78 కార్డు రుజువు చేస్తున్నది.

యు. టి. ఎఫ్. శ్రమ ఫలితంగా నెల్లూరు జడ్. పి. ఉపాధ్యాయులు సి. డి. పొందగలిగేరు. కాని స్థానికంగా ఉన్న పైరవీ సంఘాలు తగుదునమ్మా అని దాన్నంతటినీ తమ ఖాతాకు జమకట్టుకొంటూ ప్రచారంలోకి దిగేయి. నంది ఎవరో పందెవరో విచక్షణాపరులైన ఉపాధ్యాయవర్గం గుర్తించగలరని ఆశిస్తూ, కొత్తపాలెం, జిల్లా పరిషత్తు హైస్కూలు ఉపాధ్యాయ వర్గం ఆ గాలివాటం బాపతు సంఘాల్ని నమ్మవద్దని ఒక లేఖ ద్వారా హెచ్చరిక చేసింది.

## కల్వకుర్తి సమితి శాఖ

మ. నగర్ జిల్లా, కల్వకుర్తి సమితి శాఖ సర్వసభ్య సమావేశం 5-3-78 న జరిగింది. శ్రీ కె. రాంరెడ్డిగారి పర్యవేక్షణలో శ్రీ యస్. జగపతిరావు ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా శ్రీ జి. లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ జి. రాములు, టి. రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ విష్ణుమూర్తి, కార్యదర్శులుగా శ్రీ ఎ. రామస్వామి, శ్రీ నదేశ్వరాచారి, జిల్లా కౌన్సిలరుగా శ్రీ ఆలీ అహ్మద్ ఎన్నికయ్యారు.

## అనకాపల్లి

స్థానిక 'రామా బాలానంద సంఘం (రిజిష్టర్డ్) ఆధ్వర్యాన రిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరిగింది. ఆ సందర్భంలో వివిధ పాఠశాలల బాల బాలికలకు ఆటలు, పద్య పఠన పోటీలు జరిపి, బహుమతులిచ్చారు.

## ఖమ్మంజిల్లా AELF తో కలెక్టర్ సమక్షంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల చర్చలు

ఖమ్మంజిల్లాలో AELF ఆఫీసునుండి గ్రాంటురిలీజుకాని కారణంగా ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురిఅగుట జరిగినది. ఈ విషయమై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కలెక్టర గారి దృష్టికి తీసుకువెళ్ళిన ఫలితంగా 10-2-78న వివిధ సమితుల బి డి ఓలు, జిల్లాపరిషత్ కార్యదర్శి, పరిషద్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, A E L F , ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేశారు ఆసమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు గత 6 నెలల కాలంనుండి A E L F నుండి గ్రాంట్లు విడుదల కానికారణంగా ఉపాధ్యాయులు ఇంక్రిమెంట్సు, ఇన్ సెంటివ్ ఇంక్రిమెంట్సుతో జీతములు పొందుటలోను, సరెండర్ లీవ్స్, ఏజన్సీ స్పెషల్ ఎలవెన్సులను పొందలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని కలెక్టర్ గారికి వివరించారు. కలెక్టర్‌గారి సమక్షంలో జరిగిన చర్చల పర్యవసానంగా ఈ క్రింది విధంగా A E L F అధికారులు అంగీకరించారు.

(1) ఎవ్విధమైన బకాయీలమంజూరు సందర్భంలోను ముందుగా సర్వీసు పుస్తకములను పరిశీలించు పద్ధతికి స్వస్తి చెప్పుట (2) కుటుంబనియంత్రణ ఆపరేషన్సు చేయించుకొన్న వారి విషయంలో గ్రాంటు రిలీజుకు ఒరిజినల్ సర్టిఫికేట్ కుబదులు, ట్రూకాపీ అనుమతించుట(3) గ్రాంటు requirement statement హైస్కూల్ ప్రధానోపాధ్యాయులనుండి 7 వతేదీలోగా జిల్లాపరిషత్తుకు, సమితులు జిల్లాపరిషత్తునుండి 15వ తేదీలోగా AELF కు, AELF నుండి 25వ తేదీకల్లా గ్రాంటు రిలీజు జరగాలన్న గత పద్ధతిని సక్రమంగా పాటించుటకు, పెరిగినD.A ఈనెల వేతనంతో చెల్లించుటకు అంగీకరించారు.

## 8వ అఖిల భారత చిత్రకళా పోటీలు మే నెలలో నవరంగ్ చిత్రకళా నికేతన్ అధ్వర్యాన

వచ్చే మె నెలలో గుంటూరుజిల్లా వెల్లటూరులో నవరంగ్ చిత్రకళానికేతన్ అధ్వర్యాన 8వ అఖిల భారత బాలల చిత్రకళా ప్రదర్శనను, 5వ ఔత్సాహిక చిత్రకళా ప్రదర్శనను నిర్వహించి, విరివిగా బహుమతులను ఇచ్చి చిత్రకళలో అభిలాషగల బాలబాలికలను, యువతీయువకులను ప్రోత్సహించటానికి నిర్ణయించ బడినది.

ఈ బాలల చిత్రకళా ప్రదర్శనకు వివిధ రాష్ట్రములకు చెందిన 17సం॥ల లోపు బాలబాలికలు తాము స్వయముగా వేసిన, వివిధ వర్ణ చిత్రములను పంపవచ్చును వీరికి ఈ సంవత్సరము ప్రత్యేక అంశముగా "గాంధీ జీవిత చరిత" చిత్రణకు ఏర్పాటు చేశారు. సాధారణ విభాగములో ఎవరికి ఇష్టమైన భావాలను వారు చిత్రించ వచ్చును. రెండు విభాగములలోనూ కలసి ఒక్కొక్కరు 5 చిత్రాలకు మించి పంపరాదు. ఒక్కొక్క చిత్రానికి ప్రవేశ రుసుము 50పైసలు మాత్రమే. చిత్రం సైజు 15'' × 10'' లకు తగ్గరాదు. చిత్రాలను ప్రదర్శనకు వీలుగా వాటికన్నా పెద్ద కార్డు



## జీవిత చందాదారులు

180 శ్రీమతి కె. రాజేశ్వరీదేవి ప్రభుత్వ జూనియర్ కళాశాల' రేపల్లె గుంటూరుజిల్లా.
183 శ్రీమతి జి. సమాధానం భీమవరం, పశ్చిమ గోదావరిజిల్లా.
184 శ్రీ సి. హెచ్. వెంకటరత్నం భీమవరం, ప. గో. జిల్లా.
187 శ్రీమతి సి. హెచ్. సుగుణమ్మ కొమరిగిరిపట్నం, తూ. గో. జిల్లా.
188 శ్రీమతి పి. ఝాన్సీలక్ష్మి అమలాపురం, తూ. గో. జిల్లా.
189 శ్రీమతి వై. రామలక్ష్మి అమలాపురం, తూ. గో. ,,
190 శ్రీ బసవ అప్పారావు గోడితిప్ప తూ. గో. ,,
191 శ్రీ కె. యన్. శ్రీరాములు తుందుర్రు, ప. గో. ,,
192 శ్రీ పి. జి. జె.పాల్ కనకాయలంక, ప. గో. ,,
194 శ్రీ జి. లక్ష్మణరావు నవుడూరు, ప. గో. ,,
195 శ్రీ కె. ఆర్. కె. ఆచార్యులు దొడ్డిపట్ల, ప. గో. ,,
196 శ్రీ వై. పాండురంగారావు అమలాపురం, తూ. గో. ,,
197 శ్రీ టి. శామ్యూల్ అమలాపురం. తూ. గో. ,,
199 శ్రీ డబ్ల్యు. చెంచురామిరెడ్డి కరవది, ప్రకాశం ,,
200 శ్రీ యం. కోటయ్య కరవది. ప్రకాశం ,,
203 శ్రీ పి. శ్రీరాములు పెంట్లవెల్లి, మ. నగర్ ,,
204 కుమారి సి. హెచ్. సుబ్బలక్ష్మి వడలి, ప. గో. ,,
205 శ్రీ కె. చిరంజీవి కందుకూరు. ప్రకాశం ,,
206 శ్రీ పి. వి. గోపాలమూర్తి పల్లిపాలెం, తూ. గో. ,,

---

బోర్డుపైన అంటించి, చిత్రం వెనుక చిత్రంపేరు, చిత్రకారునిపేరు, చిరునామా, వయస్సు, చదువుతున్న తరగతి వ్రాయవలెను ఈ చిత్రాలు అన్నీ స్వయంగా వేసినవి మాత్రమే అయివుండవలెను. నకిళ్ళు, అనుకరణలుగాని పోటీకి అంగీకరించబడవు. రెండు విభాగములలోను, విడివిడిగా ఒక స్వర్ణపతకము: 12 ప్రధమ, 12 ద్వితీయ, 12 తృతీయ మరియు అనేక ప్రత్యేక బహుమతులుకలవు.

ఔత్సాహిక చిత్రకళా పదర్శనకు 18 సం॥లు దాటినవారు తాము స్వయముగా వేసిన వివిధ వర్ణచిత్రములను పంపవచ్చును. ఒక్కొక్క చిత్రానికి ప్రవేశరుసుము 1.00. ఒక్కొక్కరూ 15 చిత్రాలకుమించి పంపరాదు. వానిలో ఉత్తమ చిత్రాలకు ఒక స్వర్ణపతకము, 10 నగదు బహుమతులు, 2 క్యామెల్ ఆర్డుల వార్డులు 10 ప్రత్యేక బహుమతులు, మరియు అనేక రజితపతకములు బహూకరింపబడును చిత్రములు పంపుటకు ఆఖరుతేది 20-3-1978. పూర్తివివరములకు దరఖాస్తు ఫారములకు స్వంత చిరునామా గల కవరులో శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ, సెక్రటరీ నవరంగ్ చిత్రకళా నికేతన్, వెల్లటూరు–522 57, వయా తెనాలి, గుంటూరు జిల్లా. అను చిరునామాకు వ్రాయవలెను ★

**2, 3, 4, 5 తరగతులకు యాన్యువల్ పరీక్షాపత్రాలు సిద్ధంగా వున్నవి.**

ఉపాధ్యాయ సోదరీ, సోదరులారా!

గతంలో యు టి యఫ్. తూ. గో. జిల్లాశాఖపక్షాన ప్రచురించిన ప్రశ్న పత్రాలను తీసుకొని ప్రోత్సహించిన మి అందరికీ అభివందనాలు మళ్ళీ 1977-78 యాన్యువల్ పరీక్షాపత్రాలు మీ సూచనలు, సలహాల మేరకు యస్. ఇ. ఆర్. టి మోడల్‌లో తయారై సిద్ధంగా ఉన్నవి.

వీటిద్వారా మిగిలిన ప్రతి పైసా యు. టి. యఫ్. కే చెందుతుంది గనకార్యకర్తలు, అభిమానులు మరింత ప్రోత్సహించి సహకరింప ప్రార్థన. సొమ్ము ముందుగా పంపిన వారికి పోష్టల్ ఖర్చులు ఉచితం.

రేట్లు : 5వ తరగతి (హిందీతో) 0-35 పై.

2, 3, 4 తరగతులకు 0-25 పై.

ఇట్లు,

ఎ. లెనోరా, కరస్పాండెంటు

యు. టి. యఫ్. ఎగ్జామినేషన్ సెంటర్

ఎంప్లాయీస్ హోం. అమలాపురం - 533 201

**V. G. S. GOLDEN GUIDES**

5th Class to 10th Class Intermediate & all Degree courses for all subjects

7 th Class

All Text papers & Pocket Guides

10 th Class

MINI POCKET GUIDES

Intermediate


All Text Papers

6th Class to 10th Clsss Science. Social studies, English Record Books, Railway service Commission & Publick service Commission Guides, General Books, Novels and Dramas.

For Copies

**V. G. S. PUBLISHERS**

AMALAPURAM - 533 201



ఖమ్మంలో ధర్నా

# ప్రభుత్వ ఉత్తర్వులు

(20 సం॥ల సర్వీసువున్న వాలంటరి రిటైయిరుమెంటు ఉత్తర్వు)

## GOVERNMENT OF ANDHRA PRADESH

**Pension – Scheme of Voluntary Retirement for State Govt. Employees-Orders-Issued Finance & Planning (Fin Wing. Pen. 1) Department.**

G. O. Ms. No. 413. Dated 29-11-1977.

Read the following :

1. G. O. Ms. No. 187, Fin. & Plg (Fin Wing. Pen 1) dt 29-7-75.
2. G. O. Ms. No. 198, Fin. & Plg. (Fin Wing Pen. 1) dt 4-8-75.
3. Govt. of India, Ministry of Home Affairs, Dept. of Personnel & Administrative reforms, Office Memo, No. 25013/7/77. Estt. (A) Dt. 26-8-77.

ORDERS :

In the orders first and second read above instructions were issued regarding the retirement of Govt servants, before reaching the age of superannuation in public interest of those instructions, a Govt. servant also can retire from service by giving three months notice subject to the conditions laid in the orders read above, as clarified or amplified subsequent.

The Govt. of India. through their office memo. third read above, have introduced the Voluntary Retirement Scheme for the Central Govt. employees This scheme envisages, among other things, voluntary retirement, after completion of 20 years qualifying service, with a weightage of upto 5 years Govt. have examined the Central Scheme and have decided to introduce a 'Voluntary Retirement Scheme' for the State Govt. employees.

After careful consideration of this question, Govt. have decided that the Govt. servants may be allowed to retire voluntarily after 20 years qualifying service on proportionate pension and gratuity, with a weightage of upto five years service. Accordingly, the followin instructions are issued,

i. Govt. servants who have put in not less than twenty years qualifying service may, by giving atleast three months notice, in writing to the authority which has power to make a substantive appointment to the post from which they propose to retire, retire from service voluntarily under this scheme. This scheme is purely optional, the initiative restring wish Govt. servants themselves. Govt. does not have the reciprocate right to retire Govt. servants, on its own under this scheme.

ii The benefit of 'Retiring Pension' will be admissible to the Govt. servants retiring under this scheme.

iii A notice of less three months may also be accepted by the competent authority in deserving cases with the approval of Govt.

iv. If a Govt. servant retires under this scheme while he is on "Leave not due" without ruturning to duty, the retirement shall take effect from the date of commencement of the "Leave not due" and the leave salary paid in respect of such Leave not due shall be recovered

v. Before a Govt servant gives notice of voluntary retirement under this scheme, he should satisfy himself by means of a reference to the appropriate administrative authority that he has, in fact, completed twenty years qualifying service.

vi. A notice of voluntary retirement may be withdrawn subsequently only with approval of the authority mentioned instructions 1) above provided the request for such withdrawal is made before the expiry of the notice.

vii. When a notice of voluntary retirement is givan under this scheme, the authority competent to accept the notice under instructions (i) above, shall immediately review the cases to see whether departmental disciplinary or court proceedings are pending or contemplate against the Govt. servant seeking voluntary retirement, which is his opinion are likely to colminate in major penality of dismissal or removai from service. The notice of voluntary retirement may be refused in such cases by the competent authority.

viii On receipt of a notice of voluntary retirement, the authority competent to accept the notice, shall issue an order before the expiry of the notice period, either accepting or rejecting the voluntary retirement. Such Govt. servant shall not however retire, unless the notice of voluntary retirement is accepted by the competent authority.

ix. While granting proportionate pension to a Govt. servant retiring voluntarily under this scheme, Weightage of upto five years would be given as an addition to the actual qualifying service, rendered by him. The weightage shall be subject to the following conditions.

a) The total reckonable service for calculation of pension and gratuity i. e. actual qualifying service with weightage of upto five years shall be subject to a maximum of 33 years.

b) The weightage shall be restricted to the period left for superannuation. In other words, if a Govt. servant is left with just one or two years service to retire on superannuation pension the weightage will be subject to a maximum of that period i. e. (the period left for superanuuation)

c) Govt. Servants retiring voluntarily under this

scheme shall not be eligible for the weightage in service, admissible subject to certain conditions, in accordance with orders issued in G. O. Ms. No. 266. Fin. & Plg. (Fin. Wing) Pen 1) Dept. dt 3-5-76, G. O. Ms. No. 266 Fin. & Plg (Fin. Wing. Pen. 1) Dept. dt. 2-3-77 and G. O. Ms No. 328 Fin. & Plg. (Fin. Wing. Pen. 1) Dept. dt 26-9-77.

d) The weightage under the scheme will be only an addition to the qualifying service for purpose of pension and gratuity. It will not entitle the Govt. servants to any national fixation of pay for the purposes of calculating the pension and gratuity which will be based on the actual emoluments calculated with reference to the date of retirement.

x. The amount of pension to be granted after giving weightage under this scheme will be subject to the provisions of articles 351 and 470 of Civil service Regulations/Rule 236 and 238 of Hyderabad Civil service rules.

xi. The scheme of voluntary retirement under these orders will not apply to these Govt. servants on deputation to autonomous bodies/public sector undertakings etc. Who propose to get absorbed in the antonomous bodies/undertaking etc. and the grant of retirement benefits to them in respect of their service under Govt. will continue to be governed by the seperate set of instructions issued by the Govt. in this regard.

xii. Govt. servants retiring voluntarily under this scheme would continue to be subject to the provisions in the pension rules relating to post retirement commercial employement. Where ever in their cases, permission for the post retirement commercial employement will be granted liberally.

4. In the light of these orders necessary amendments to the relevent rules will be issued seperately.

(By order and in the Name of the Government of Andhra Pradesh)

B. P. R. VITHAL
Secretary to Government.

---

(ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిపై వివరణ ఉత్తర్వు)

## PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION A. P. HYDERABAD

Rc. No. 2339 B1-2/76 Dated 3-2-1978.

Sub: Ele. Edn. Teacher Pupil ratio of 1:30 draft amendment to rnles relating to Ele. School certain clarifications-Issued.

Read: 1) Govt. Memo No. 3963-T 1/75-1 Edn. Date 9-3-76.
2) G. O. Ms. No. 811 Edn. Dated 9-8-77.
3) G. O. Ms. No. 812 Edn. Dated 9-8-77.

Some of the District Educational Officers in the State have raised some doubts with regard to the implementation of teacher pupil ratio consequent on the issue of Government orders in the references 1 to 3 cited.

The clear their doubts the following detailed clarifications are issued for their guidance.

1) To teacher pupil ratio is 1:30 on average attendance.
2) No grant shall be calculated for any teacher in an aided Elementary School with an average total attendance of less than 30 pupils.
3) Grants shall be allowed at one teacher for every 30 pupils in average attendance and when the avarage attendance exceeds 30 or Multiples of 30 one more teacher may be allowed provided the excess is 20 or more.
4) Grants in no case shall be calculated formore teachers than there are classes or sections in a school or than are actually employed in a school which ever is less.
5) No class or section shall unless the avarage attendance exceeds 50 be devided into two sections (i. e.) for bifurcation of a class the average attendance in that class should exceed 50. Similarly for fibracation of a class the average attendance should exceed 100 and to divide a particular class into 'N' Section the avarage attendance in that class should exceed (N.1) 50.
6) For the aided Elementary Schools in agency areas the Teacher Pupil Ratio of 1:20 shall continue to be followed for assessment of grant as ordered by Government
7) Rule 53 of A. P. E. Rs as amended in G. O Ms No. 812 Education Dated 9-8-77 is applicable for bifurcation of a class i. e. upto 50 pupils on average attendance in a class there shall be one teacher and when the average attendance exceeds 50 pupils the class can be bifurcated.

The receipt of these proceedings should be acknowledged.

B. KONDA REDDY,
For Director of School Education.

---

(హిందీపండిత పోస్టుల ఏర్పాటు ఉత్తర్వు)

## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT

Hindi-Centrally Sponsored Soheme-Creation of 200 post of Hindi Teachers (fresh) under Centrally Sponsored Scheme during 1977-78 - Orders-Issued..

### EDUCATION DEPARTMENT

G. O. Ms. No. 87, Dated 23-1-1978.

Read the following :

1. From the Under Secretary to Government of India, Ministry of Education and Social Welfare, New Delhi, Lr. No. 16-5-77-

D. 119L) Dt. 10-5-77.

2. From the Director of School Education Lr Rc No. 1740/S2/77, Dt. 5-8-77 and 23-9-77.

ORDER :

In their letter first read above the Government of India have coveyed their administrative approval to the appointment of 80 posts of Grade-I and 120 posts of Grade-II Hindi teachers during the year 1977-78 under Centrally Sponsored Scheme.

2. In the circumstances started by the Director of School Education in his letters read above Government hereby accord sanction to the creation of (80) Grade-I and (120) Grad-II posts of Hindi teachers with effect from the date of appointment upto 28-2-78, as indicated in Annexure I to this order at an estimated expenditure of Rs. 5.71,200/- (Rupees five lakhs seventy one thousand and two hundred only).

3. The posts shall be distributed among the needy schools under different managements subject to the following conditions :

a) Grade-I posts should be distributed among the full blown High Schools including Oriental Schools where there are no Grade-I Hindi Pandits either to and they should be distributed keeping in view the year of establishment of the said school with Recognition i. e. the institutions opened and recognised earlier should be provided with these posts first.

b) If any posts of Grade-II pandits become surplus due to lack of sufficient work load in Hindi consequent on the allotment of Grade-I post, such posts should be transferred to such of the High Schools including Oriental High Schools that are not having even a Grade-II post keeping in view the year of their establishment and if the management as fulfilled all conditions laid down by the Department from time to time.

c) The posts of Grade-II Pandits intended for Upper Primary Schools may be distributed among the Upper Primary Schools including Oriental Uppar Primary Schools not having posts of Hindi Pandits. If there are any part-time Hindi Pandits working in the same management they should be appointed in these posts provided their posses requisite qualifications strictly in order of their seniority. No posts should be filled up by an outsider if there are qualified part-time pandits working under the management concerned.

4. The expenditure shall be debited to the heads of account shown in the Annexnre-II to this order.

5. The posts sanctioned in this order are eligible for cent per cent assistance from Government of India. The Director of School Education shall claim Central Assistance at the appropriate time from the Government of India by furnishing the particulars of actual expenditure duly certified by Accountant General, A. P. under intimation to this Government

6. The Director of School Education is requested to include the expenditure involved to Government on the creation of the Hindi teachers posts referred to in para 1 above in the Revised Estimates 1977-78 and Budget Estimates 1978-79 in the plan budget.

7. The Director of School Education is requested to include the committed expenditure involved to Government on the continuance of the above Hindi teachers posts in the non-plan budget estimate after the end of Vth plan period when central assistance ceases.

8. The expenditure sanctioned in para (3) above shall be provided by obtaining a supplementary grant to the extent necessary for payment of salaries for January and February 1978.

9. This order issues with the concurrence of Finance & Planning (EE) Department vide their U O. No. 4487/2683/Exp.Edn./78-1 dt 5-1-1978.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

C. SRINIVASA SASTRY,
Secretary to Government.

ANNEXURE-II

| Sl. No. | Name of the Management | No. of Hindi pandit posts alloted. Grade I posts | Grade II posts | Amount sanctioned Rs. |
|---|---|---|---|---|
| 1. | Government | 27 | 12 | 1,33 140 |
| 2. | Zillaparishad | 34 | 10 | 1,51,20 |
| 3. | P. Samithis | Nil | 66 | 2 12,520 |
| 4. | Municipality | 1 | 6 | 22 820 |
| 5. | Aided | 18 | 26 | 51,520 |
| | Total | 80 | 120 | 5,71,200 |

(ఉద్యోగి అంత్యక్రియలకు సహాయము రు 500/- కు పెంపు)

## GOVERNMENT OF ANDHRA PRADESH

### A B S T R A C T

Welfare – Welfare of Government employees – sanction of expenditure on obsequires of deceased Government employees– Amendments to certain Rules in Annexure to G.O. Ms No. 304, General Administration (Services. F) Department dated 27-4-1974 – Issued.

General Administration (AR&T II) Dept.
G. O. Ms. No 104, Dated 3-2-1978.

Read the following:

1. G. O. Ms. No. 1669, Genl. Admn (Ser F) Dept. Dt. 16-9-65.
2. G. O. Ms. No. 1052, Genl Admn (Ser. F) Dept. Dt, 5-8-1966.
3. G. O. Ms. No. 304, Genl. Admn. (Ser. F) Dept. 27-4-1977.

O R D E R :—

Under the welfare measures, the Government have evolved and introduced a scheme by which the nearest relative of the decased Government employee or the person lawfully in possession of the body of the deceased Government employees whether gazetted or non-gazetted, is at present eligible to receive financial assistance of not more than Rs. 300/- depending on circumstances of each case. Such financial assistance was being given only in cases involving the death of a Government employees while working in this office or on tour or on inspection, or while on his way to office or while returning from office to his residence.

2. Now in view of the increased cost of obsequies it was suggested that an exgratia payment of 300-sanctioned at present may be enhanced to Rs. 500/- and the existing concession of giving advance of Rs. 1000/- or 3 months pay to the families of deceased Government servants recoverable from DCRO or arrears of salary may be with drawn in view of the fact that the C. C. D. C. in majority of cases happens to be nearly encumbered with long term loans, like House Building Allowance Additional advanee for performing obsequies etc. may further encumber the D. C. R. G.

3. The matter was considered at the Andhra Pradesh Civil Services Joint Staff Council meeting held on 11-10-1977 and it was recommended to enhance the ex-gratia amount of Rs. 300/- to Rs. 500/- and the existing concession of giving advance of Rs. 1000/- to the families of deceased to be recovered in accept the recommendation and the following amendments are issued.

#### AMENDMENTS

In the annexure to G. O. Ms. No. 1669, General Administration (Services F) Department, dated 1965 as subsequently amended in G. O. Ms. No. 1052 General Administration Services F) Department dated 5-8 1966 and in G O. Ms. No. 304 General Administration (Servicee.F) Department Dated 27-4-1977.

a) The existing rule 3 uuder "sanction of expenditure" shall be substituted as under:

3. The amount that may be sanctioned by the the Head of Office for the purpose shall not be more than rupees five hundred

4. The orders with drawing the advance of Rs. 1000/- sanctioned in G. O Ms. No 295, Finance and Planning (Accts & Loans) dated 31:10.1975 towards relief to Government servants who die in harness will issue separately.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

I. J. NAIDU,
Chief Secretary to Government'

(ఇంటిఅద్దె పొందుటకు వివరణ ఉత్తర్వు)

## GOVERNMENT OF ANDHRA PRADESH

### A B S T R A C T

ALLOWANCES – House Rent Allowanee—Officers drawing pay of more than Rs. 1,000 Revision of rates–Orders–Issued.

FINANCE & PLANNING (Finance Wing PRCI) Department.

G. O. Ms. No. 326, Dated 23rd Sept. 77

Read the following:

1. G. O. Ms. No. 350, Finance (PC) Dept. dt. 27th Sept.71.
2. G. O. Ms. No. 341, Finance & Planning (Finance Wing P.R.C.I Dept. dt 27th Nov. 1975

O R D E R :—

In the G. O. Second read above orders have been issued that Government servants, including officers of the All India Services, whose place of duty in Hyderabad, Secunderabad, Visakhapatnam, Warangal, Vijayawada and Guntur drawing pay upto Rs. 1,000 per mensum shall be eligible to draw House Rent Allowance at the rate of 15 percent of pay without any maximum limit and that similar officers drawing pay of morethan Rs. 1,000 per mensum in these places shall continue to draw House rent Allowance at the existing rate subject however to a minimum of Rs. 150 per mensum.

2. Government have reviewed this position and hereby order, in modification of para (ii) of the G. O Second read above, that Government servants including officers of the All India Services, whose place of duty in Hyd , Secunderabad, Visakhapatnam, Warangal, Vijayawada- and Guntur, drawing pay of more than Rs. 1,000 per mensum shall also be eligible to draw House Rent Allowance at the rate of 15% of pay subject however to a maximum of Rs. 400 per mensum.

3. These orders shall come into force with effect from 1st October 1976.

4. The other conditions stipulated in the G. O. second read above shall continue to apply.

(By order and in the name of the Governor of Andhra Pradesh

B. P. R. VITHAL,
Secretary to Government.

# జీవిత చందాలు



176 శ్రీ మధుర నారాయణమూర్తి
వాడలరేవు, తూ. గో. జిల్లా



179 శ్రీ బి. జోబేసు
రెడ్డిగూడెం, కృష్ణాజిల్లా



182 శ్రీ యల్. నాగిశెట్టి
కొల్లాపురం, మ. నగర్ జిల్లా



185 శ్రీ జె. సాంబశివరావు
సిద్ధాంతం, ప. గో. జిల్లా



186 శ్రీ వి. వెంకటేశ్వర్లు
కన్నెగండ్ల, గుంటూరుజిల్లా



193 శ్రీమతి పి. కోటేశ్వరమ్మ
అంపాపురం, కృష్ణాజిల్లా



198 శ్రీ పి. కృష్ణారావు
పాకాల ప్రకాశంజిల్లా




201 శ్రీ యం. హనుమంతరావు
ఆలకూరపాడు, ప్రకాశంజిల్లా




శ్రీ కె.వి.వి.ఎస్.ఎన్. ప్రసాద్‌చౌదరి
కొడవటివారిలంక, తూ. గో. జిల్లా
(భవన నిధికి రు. 400)

 IUV01A135 Regd No. H/VJ-69

· రాష్ట్రవ్యాపిత ధర్నాలో కొన్ని దృశ్యాలు.



నల్గొండలో ధర్నా దృశ్యం



విశాఖలో ధర్నా దృశ్యం



వరంగల్లులో ధర్నా దృశ్యం

Published by M. Venkataratnam on behalf of A. P. United Teachers Federation From U. T. F. office Akulavari Veedhi, Vijayawada-2 and Printed by him at Prajasakti Press, Vijayawada-2
Editor : M. Venkataratnam